



# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 174 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | బుధవారం 17 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 174 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 17 WEDNESDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


# ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవద్దు: చంద్రబాబు

అమరావతి: ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని సీఎం చంద్రబాబు సూచించారు. కేబినెట్ భేటీ ముగిశాక రాజకీయ అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. "అక్టోబరు తర్వాత ఇసుక రీచులన్నీ అందుబాటులోకి వస్తాయి. బోట్ సొసైటీలకు కూడా అనుమతి ఇస్తున్నాం. డంప్ యార్డుల్లో 43 లక్షల టన్నుల ఇసుక ఉంది. వచ్చే 3 నెలల్లో కోటి టన్నుల ఇసుక అవసరం. నదుల్లో పూడిక, బోట్ సొసైటీల ద్వారా 80లక్షల టన్నుల ఇసుక వస్తుంది. కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలి.లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలి. శాఖల సంబంధిత అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలి. మంత్రులు తమ శాఖల పరిస్థితిని ప్రజలకు వివరించాలి. వివాదాలు లేకుండా ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ వెళ్తున్నాం. ఈనెల 22 నుంచి ఐదు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి. పంటలబీమా పథకం అమలుకు ముగ్గురు మంత్రులతో కమిటీ వేస్తున్నాం. గత



ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసం చేసింది" అని చంద్రబాబు వివరించారు. కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బియ్యం అక్రమాలపై మంత్రివర్గంలో చర్చ జరిగినట్టు సమాచారం. తండ్రి పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్, కొడుకు ఎమ్మెల్యే, ఇంకో కుమారుడు రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఛైర్మన్. ఈ ముగ్గురూ కలిసి బియ్యం రీ సైక్లింగ్ చేసి కిలో రూ.43కి ఎగుమతి చేశారని ఆక్షేపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరగాలని నాదెండ్ల మనోహర్ తెలిపారు. వచ్చే మంత్రివర్గ సమావేశంనాటికి ఏం చేద్దాం అనే దానిపై విధివిధానాలతో రావాలని నిర్ణయించారు.

**ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు.. బిల్లుకు ఏపీ క్యాబినెట్ ఆమోదం**

ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది.కొత్త ఇసుక విధానం, పౌరసరఫరాల శాఖ రూ.2వేల కోట్ల రుణానికి ప్రభుత్వం గ్యారంటీ తదితర అంశాలకు ఆమోదముద్ర వేశారు. నూతన ఇసుక విధానంపై త్వరలో విధివిధానాలు రూపొందించను న్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు నిమిత్తం ఎన్సీడీసీ నుంచి రూ.3,200 కోట్ల రుణానికి వ్యవసాయ, సహకార కార్పొరేషన్‌కు ప్రభుత్వ గ్యారంటీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈనెల 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. టేబుల్ ఎజెండాగా మరికొన్ని అంశాలపైనా చర్చించారు. అధికారంలోకి వచ్చి నెల రోజులైన దృష్ట్యా పనితీరుపైనా సమీక్షించారు. ప్రజల నుంచి వస్తున్న అభిప్రాయాలపైనా సమావేశంలో చర్చించారు.

## పూజా ఖేడ్కర్ ట్రైనింగ్ నిలుపుదల.. వెనక్కి రావాలని ఆదేశం!



దిల్లీ: పలు వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన ట్రైనీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేడ్కర్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది.అడ్డదారుల్లో ఆమె ఐఏఎస్ ఉద్యోగం సంపాదించారంటూ పెద్ద ఎత్తున వస్తోన్న ఆరోపణలతో ఉన్నతాధికా రులు చర్యలు చేపట్టారు. పూజా ఖేడ్కర్ ట్రైనింగ్‌ను నిలుపుదల చేసి తిరిగి ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌కు రావాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అధికార దుర్వినియోగం, యూపీఎస్సీకి తప్పుడు అఫిడవిట్ సమర్పిం చడం వంటి ఆరోపణలతో పూజా ఖేడ్కర్ వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. మహారాష్ట్రలోని జిల్లా శిక్షణా కార్యక్రమం నుంచి పూజా ఖేడ్కర్‌ని రిలీవ్ చేస్తున్నట్లు జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఓ ప్రకటనలో తెలిపింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కి ఆమె సమర్పించిన పలు ధ్రువీకరణ పత్రాలల్లో ఆమె దృష్టి లోపానికి సంబంధించిన అంశంపై దర్యాప్తు జరుగుతోంది. పూజా వ్యవహార శైలిపై ఆరోపణలు రావడంతో పుణె నుంచి వాసింకు బదిలీ చేశాక ఆమెపై తీసుకున్న తొలి పెద్ద చర్య ఇదే కావడం గమనార్హం.

# భద్రతా లోపాలకు ప్రభుత్వానిదే బాధ్యత

### దోడా ఉగ్ర ఘటనపై రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ : జమ్మూ కశ్మీర్‌లో దోడా జిల్లాలో చోటుచేసుకొన్న ఉగ్ర దాడిపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. గత కొన్ని నెలలుగా భారత సైన్యంపై ఉగ్ర దాడులు పెరగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పరిస్థితికి ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శించారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.''నేడు జమ్మూకశ్మీర్‌లో అమరులైన సైనికులకు నివాళి. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను. ఒక దాని తర్వాత మరొకటి ఉగ్రదాడులు జరగడం ఆందోళనకరం. ఈ వరుస దాడులు అక్కడి పరిస్థితులను తెలియజేస్తున్నాయి. భాజపా తప్పుడు రాజకీయాల ఫలితాలను సైనికులు, వారి కుటుంబాలు అనుభవిస్తున్నాయి. ఈ భద్రతా వైఫల్యానికి ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి. దేశ సైనికులకు హాని చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.



దేశం మొత్తం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడాలి" అని రాహుల్ తన ట్విటర్ ఖాతాలో పేర్కొన్నారు.గత 32 నెలల్లో జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడిలో 48 మంది సైనికులు మృతి చెందారు. ఈ నెలలో జరిగిన రెండు దాడుల్లోనే తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరంగా మారింది. గత నెలలో కూడా జరిగిన జంట దాడుల్లో ఆరుగురు సైనికులు కన్ను మూశారు. ఇక గత నెలలోదాడి చేసిన ఉగ్రవాదులు తొమ్మిది మంది పౌరుల ప్రాణాలు తీశారు.

# సరిహద్దులో 'ఉగ్ర' కలవరం.. నాలుగు నెలల్లో 22మంది మృతి!

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో వరుస ఉగ్రదాడులు కలవరపెడుతున్నాయి. ముఖ్య ంగా కఠువా, దోడా వంటి సరిహద్దు జిల్లాలు వరుస దాడులతో ఉలిక్కిపడుతున్నాయి. గడిచిన 32 నెలల్లో జరిగిన దాడుల్లో దాదాపు 50 మంది భద్రతా సిబ్బంది సహా సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు అంచనా.నాలుగు నెలల్లోనే ఐదు భారీ ఉగ్రదాడులు జరగ్గా.. ఆర్మీ కెప్టెన్‌తో సహా 12 మంది భద్రతా సిబ్బంది అమరులయ్యారు. మరో 10మంది సామాన్యులు చనిపోగా.. 55 మంది గాయపడ్డారు.సరిహద్దు జిల్లాల్లో పదుల సంఖ్యలో ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారనే సమాచారంతో భద్రతా దళాలు ప్రత్యేక ఆపరేషన్‌లతో వారిని మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని ఉగ్ర దాడులను పరిశీలిస్తే..

**ఏప్రిల్ 22న రాజౌరీ జిల్లాలో ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఉగ్రవాదులు కాల్చి చంపారు.**



ఏప్రిల్ 28న ఉధంపుర్ జిల్లాలో చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో గ్రామ రక్షక సిబ్బందిలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు.మే 4న పూంఛ్ జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో ఒక వాయుసేన సిబ్బంది చనిపోగా, మరో ఐదుగురు గాయపడ్డారు.జూన్ 9న రియాసి జిల్లాలో ఓ పర్యటక వాహనంపై ఉగ్రదాడులు జరిపిన దాడిలో తొమ్మిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. 42 మందికి గాయాలయ్యాయి.జూన్ 11, 12 తేదీల్లో కఠువా జిల్లా ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులతోపాటు ఓ సీఆర్‌పీఎఫ్ జవాన్ చనిపోయారు. అదే రోజు దోడా జిల్లాలో ఉగ్రదాడిలో ఐదుగురు రాష్ట్రీయ రైఫిల్స్ సిబ్బంది, ఓ స్పెషల్ పోలీస్ అధికారి తీవ్రంగా గాయపడ్డారు.జూన్ 26న దోడా జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు.జులై 7 తేదీన రాజౌరీ జిల్లాలోని ఓ సెక్యూరిటీ పోస్టుపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇందులో ఓ సైనిక జవాను తీవ్రంగా గాయపడ్డారు.జులై 8న కఠువా జిల్లాలో జరిగిన దాడిలో ఐదుగురు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.జులై 16న దోడా జిల్లాలో జరిగిన ఉగ్రదాడిలో నలుగురు భద్రతా సిబ్బంది అమరులయ్యారు. వీరిలో ఒకరు ఉన్నతాధికారి ఉన్నారు.

## కొడాలి నాని, అనుచరుల కబ్జాల నుంచి విముక్తి కల్పిస్తున్నాం: ఎమ్మెల్యే రాము



గుడివాడ: కృష్ణాజిల్లా గుడివాడలోని శరత్ థియేటర్‌లో ఏర్పాటు చేసిన తేనీటి విందుకు స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని పట్టణంలోని శరత్ థియేటర్‌ను ఆక్రమించుకుని గత ఐదేళ్లుగా వైకాపా కార్యాలయం ఏర్పాటు చేశారు.కూటమి ప్రభుత్వం రాగానే శరత్ టాకీస్‌ను యాజమాన్యం స్వాధీనం చేసుకుంది. యాజమాన్యంలో ఒకరైన మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే, తెదేపా నేతలు తేనీటి విందుకు హాజరయ్యారు. థియేటర్‌లో వైకాపా ఫ్లెక్సీలు, కొడాలి నాని ఫొటోలను యాజమాన్యం తొలగించింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.. తమకు జరిగిన అన్యాయంపై థియేటర్ హక్కుదారులు తనను కలిసినట్టు చెప్పారు. గుడివాడలో ఇన్నాళ్లూ అరాచకానికి అడ్డాగా వైకాపా కార్యాలయం నిలిచిందన్నారు. "ఇక్కడకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి ఉండేది. చివరకు ముగ్గురు హక్కుదారులు థియేటర్‌కు వస్తే బెదిరింపులు ఎదుర్కొనే పరిస్థితి. గుడివాడ వ్యాప్తంగా కొడాలి నాని అనుచరులు పేద, మధ్యతరగతి వర్గాల ఆస్తులను కబ్జా చేశారు. మేం అధికారంలోకి వచ్చిన 24 గంటల్లోనే కొడాలి నాని కబ్జాలో ఉన్న తొమ్మిది ఎకరాల స్థలాన్ని హక్కుదారులకు అప్పగించాం. తెదేపా ప్రజల తరఫున పనిచేస్తుంది, ప్రజల డబ్బు కోసం ఆశపడే వాళ్లెవరూ తెదేపాలో లేరు'' అని వివరించారు.థియేటర్ వాటాదారుడు యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ... "ఏళ్ల తర్వాత నా ఆస్తిని చూసుకునేందుకు వచ్చాను. 75శాతం వాటా ఉన్న మేము.. మా కష్టాన్ని ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయమని కోరాం. మా భాగస్వాముల హక్కుగా ఆస్తిని పరిరక్షించుకుంటాం" అని తెలిపారు.

# సుప్రీంకోర్టుకు మరో ఇద్దరు కొత్త జడ్జిల నియామకం

దిల్లీ: దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు మరో ఇద్దరు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. జస్టిస్ ఎన్.కోటిశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్.మహదేవన్‌లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము నిర్ణయం తీసుకున్నారు.ఈ విషయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. వీరిద్దరి నియామకానికి సంబంధించి గతంలో సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వంఆమోదముద్ర వేసింది. వీరి నియామకంపై రాష్ట్రపతి తాజాగా వెలువరించిన ఉత్తర్వులతో సుప్రీంకోర్టులో మొత్తం జడ్జిల



సంఖ్య 34కు పెరిగింది.జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్ మణిపుర్ నుంచి సుర్వోన్నత న్యాయస్థానం జడ్జిగా నియమితులైన తొలి వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయన జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లలో చీఫ్ జస్టిస్‌గా ఉన్నారు. ప్రస్తుతం మద్రాస్ హైకోర్టు తాత్కాలిక హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా కొనసాగుతున్న జస్టిస్ మహదేవన్ చెన్నైకి చెందినవారు. మద్రాస్ లా కాలేజీ పూర్వ విద్యార్థి. న్యాయవాదిగా ఆయన 9వేలకు పైగా కేసులకు హాజరయ్యారు. తమిళనాడు ప్రభుత్వం తరఫున, కేంద్ర ప్రభుత్వం తరఫున మద్రాస్ హైకోర్టులో పలు కేసులు వాదించిన ఆయన.. 2013లో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా, జస్టిస్‌గా పదోన్నతి పొందారు.

## కాంగ్రెస్ పార్టీ 'బీసీ'ల వ్యతిరేకి.. ధ్వజమెత్తిన అమిత్ షా

మహేంద్రగఢ్: ప్రతిపక్ష కాంగ్రెస్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'హస్తం పార్టీ బీసీ వ్యతిరేకి' అని ఆరోపించారు.హరియాణాలోని మహేంద్రగఢ్‌లో నిర్వహించిన ' బ్యాక్‌వర్డ్ క్లాసెస్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో 1950ల్లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాకా కలేల్కర్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేసిన ఆయన.. కమిషన్ సిఫార్సులను మాత్రం అమలుచేయలేదని విమర్శించారు.మరోవైపు " సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల వారిని గుర్తించేందుకు ఏర్పాటు చేసిన మండల్ కమిషన్ సిఫార్సులను 1980లో అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టారు. 1990లో రాజీవ్ గాంధీ రెండున్నర గంటల పాటు పార్లమెంట్‌లో ప్రసంగించి.. ఓబీసీ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించారు. కర్ణాటకలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను తొలగించి.



.మైనార్టీలకు కట్టబెట్టింది. ఒకవేళ హరియాణాలో అధికారంలోకి వచ్చినా అదే జరుగుతుంది. " అని అమిత్ షా అన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హరియాణాలో పూర్తిస్థాయి మెజార్టీతో భాజపా ప్రభుత్వం ఏర్పాటవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఏడాది చివర్లో హరియాణాలో ఎన్నికలు జరగనుండగా.. గత పదిహేను రోజుల్లో అమిత్ షా హరియాణాలో పర్యటించడం ఇది రెండోసారి. కార్యక్రమం అనంతరం పార్టీ నేతలతో అమిత్‌షా ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అక్కడి రాజకీయ పరిస్థితులను విశ్లేషించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై నేతలకు దిశానిర్దేశం చేశారు.

## జులై 21న అఖిలపక్ష సమావేశం.. టీఎంసీ గైర్హాజరయ్యే అవకాశం!

దిల్లీ: వచ్చే సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలో జులై 21 (ఆదివారం)న అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.అన్ని పార్టీలకు చెందిన ఫ్లోర్ లీడర్లు ఈ భేటీకి హాజరైనట్లయితే.. ప్రతిపక్ష నేతగా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ హాజరుకావడం ఇదే తొలిసారి కానుంది. అయితే, ఈ సమావేశానికి తృణమూల్ కాంగ్రెస్ గైర్హాజరయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. జులై 21న ఆ పార్టీ అమరవీరుల దినోత్సవంగా పాటిస్తున్నందున తమ ప్రతినిధులు ఈ భేటీకి హాజరుకావడం లేదని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 22న మొదలై ఆగస్టు 12 వరకు కొనసాగనున్నాయి. జులై 23న పార్లమెంటు ఉభయ సభల్లో కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టనుంది.ఇటీవల కొత్తగా ఏర్పాటైన 18వ లోక్‌సభ తొలి సమావేశాలు జూన్ 24 నుంచి దాదాపు వారం రోజుల పాటు కొనసాగిన విషయం తెలిసిందే. ఈ సమావేశాల్లో ఉభయసభల్లోనూ అధికార, విపక్షాల మధ్య వాడీవేడీగా వాదనలు కొనసాగాయి. కొద్దిరోజులే సభ కొనసాగడంతో కొత్త సభ్యుల ప్రమాణస్వీకారానికి సగం టైం సరిపోయింది. దీంతో బడ్జెట్ ప్రవేశపెట్టడం కుదరలేదు. అందువల్ల ఈ నెల 23న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. దీంతో వరుసగా ఏడుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనతను ఆమె దక్కించుకోనున్నారు. ఇప్పటివరకు వరుసగా ఆరుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనత మొరార్జీ దేశాయ్ పేరిట ఉండగా.. ఆ రికార్డును నిర్మలా సీతారామన్ అధిగమించనున్నారు.



రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# దోపిడీకి గురౌతున్న పారిశుద్ధ్య కార్మికుల శ్రమ



రాయల్ జర్నలిజం, (పీలేరు), జులై 16: పీలేరు పట్టణంలోనీ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారికంగా 13 మంది పారిశుద్ధ్య కార్మికులు ఉన్న, 12 మంది విధి నిర్వహణ లో ఉన్నారు అందులో కొంత మంది పారిశుద్ధ్య కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తున్నారని భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు ఆసుపత్రి పర్యవేక్షణ అధికారిపై మండిపడ్డారు. ఈయన నేడు పీలేరు లో బాస్ కార్యాలయం నందు పాత్రికేయులతో మాట్లాడుతూ దాదాపు కొన్ని సంవత్సరాల నుంచి పారిశుద్ధ్య కార్మికురాలు జి.అమరావతి పని చేయకుండా కూడా పని చేస్తున్నట్లు చూపి వేతనం దండుకొంటున్న శ్రీకృష్ణ చైతన్య జ్యోతి ఏజెన్సీ లా పారిశుద్ధ్య కార్మికుల సూపర్వైజర్ గా వ్యవహరిస్తున్న జి. శ్రీనివాసులు రెడ్డి అగ్రకులానికి చెందిన వారు కావడంతో అతను ఆసుపత్రి నందు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ తను ఏం చేసినా ఎవరు అడిగే వారు లేరని, ఆసుపత్రి సిబ్బందిని, అధికారులను తన గుప్పెట్లో పెట్టుకుని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిని తన అడ్డాగా మలుచుకొని కొన్ని సంవత్సరాల నుంచి ఆసుపత్రి నందు విధులు నిర్వహించకుండా పనిచేయని కార్మికురాలికి కూడా వేతనం చెల్లిస్తున్న పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారికి ఇది కనపడలేదా అని ఆగ్రహం వీరు వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు పారిశుద్ధ కార్మికుల సిబ్బంది కొరత ఉందని తెలిసిన కూడా అగ్రకులానికి చెందిన జి.అమరావతి విధుల్లో భాగస్వామ్యం చేయకుండా మిగతా కొంతమంది పారిశుద్ధ కార్మికుల పైన అధిక పని భారం మోపడం చాలా బాధాకర విషయం అని వీరు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి ఈ సంఘటనపై విచారణ జరిపి దోపిడీకి పాల్పడిన వారి పైన చర్యలు తీసుకొని సంబంధిత పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని లేనియెడల జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాస్ జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య నాయకులు ఎర్రబల్లి మల్లికార్జున, పల్లెపోగు హరినాధ, ముల్లంగి గురవయ్య, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్ ఎం పీ ల పైన చర్యలు తీసుకోవాలి

- *అన్నమయ్య జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి*
- *గిరిజన స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు నాగేంద్ర నాయక్ చౌహాన్*

రాయల్ జర్నలిజం రాయచోటి జూలై 16: ఈ సందర్భంగా నాగేంద్ర నాయక్ చౌహాన్ మట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా పుట్ట గొడుగుల్ల పుట్టకొచ్చిన ఆర్ ఎం పీ డాక్టర్ ల పైన చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టమని వారు తెలిపారు.కనీస అర్హత లేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో కొన్ని వందల ఆర్ ఎం పీ డాక్టర్ ల కేంద్రాలు వున్నాయని అన్నారు , 10 తరగతి, ఇంటర్ మీడియేట్ చదివిన వ్యక్తులు, మరికొంత మంది హాస్పిటల్లో ప్రాక్టీసు చేసిన వారు ఆర్ ఎం పీ కేంద్రాలను,నిర్వహిస్తున్నారని అన్నారు.రోజు రోజుకు ఎంతో మంది ప్రజలు సరైన వైద్యం అందక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నిర్లక్ష్యంగా, పట్టి పట్టనట్లు వ్యవహరించడం సరికాదని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తక్షణమే జిల్లా వ్యాప్తంగా పర్యటించి ఆర్ ఎం



పీ కేంద్రాలను సీజ్ చేయాలని డిమాండు చేశారు, ప్రజలకు వైద్యం ఎలా చేయాలో కూడా కనీసం తెలియని వారు ఆర్ ఎం పీ కేంద్రాలను ,నిర్వహిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారో చెప్పాలని డిమాండు చేశారు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గారి కార్యాలయం ఎదుట ధర్నా చెసి జిల్లా లోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి అని డిమాండు చేశారు, వర్షాకాలం మొదలవుతున్న సందర్భంగా పల్లెల్లో, గ్రామాల్లో ప్రజలకు దోమల నుంచి రక్షణకు దోమ తెరలు పంపిణీ చేయాలని డిమాండు చేశారు, గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో దోమల నుంచి రక్షణకు దోమ నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. సరైన వైద్యం అందించక పోయిన, ఆర్ ఎం పీ కేంద్రాల పైన కఠిన చర్యలు తీసుకోక పోయినా పెద్ద ఎత్తున అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో గిరిజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేసి ఆంజనేయులు, రాయలసీమ ఇన్చార్జి పోలూరి రమేష్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పూజారి నాగన్న, జిల్లా కార్యదర్శి నాగార్జున, సుండు పల్లి మండల అధ్యక్షులు ప్రసాద్ నాయక్, సుండు పల్లి మండల కార్యదర్శి రాజశేఖర్ నాయక్ పాల్గొన్నారు.

# ఇంటింటి కుష్టు వ్యాధి గ్రస్థుల గుర్తింపు సర్వేను జాగ్రత్తగా చేద్దాం



రాయల్ జర్నలిజం ( వాల్మీకిపురం ) జులై 16 : మంగళవారం చింతపర్తి పి.హెచ్.సి లో డాక్టర్ శ్రీవిద్య అధ్యక్షతన ఇంటింటి కుష్టు వ్యాధి రోగుల గుర్తింపు సర్వే పై ఆశాకార్యకర్తలకు మరియు ఎంపిక చేసిన కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా డాక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి ఆగస్ట్ 2వ తేదీ వరకు ఇంటింటి కుష్టు వ్యాధి సర్వే ఆశాకార్యకర్తలు మరియు ఎంపిక చేసి శిక్షణ ఇవ్వబడిన స్వచ్ఛంద సేవకులు చేస్తారని తెలిపారు. స్పర్శ లేని మచ్చలు, రాగి రంగులో ఉండును, మచ్చ పై భాగం లో వెంట్రుకలు మొలచవు, నొప్పి ఉండదు, చమట పట్టదు, మిన మిన మని మెరుస్తూ ఉంటాయి. శరీరంలో ఏ భాగం లో నైనా ఉండవచ్చు. ఒక మచ్చ నుండి ఐదు మచ్చలు లోపు ఉంటే పాసి బాసిల్లయి అనీ అంతకంటే ఎక్కువ మచ్చలు ఉంటే మల్టీ బాసిల్లై అంటారు. ఇందుకు 6 నెలలు చికిత్స, ఎక్కువ మచ్చలు ఉంటే ఇందుకు ఆరు నెలలనుండి ఒక సంవత్సరం పాటు మందులు క్రమం తప్పకుండా తినాలి అన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ రఫీ మాట్లాడుతూ సర్వే ఎలా నిర్వహించాలి అందుకు ఎలాంటి మెళకువలు పాటించాలి అని తర్ఫీదు ఇచ్చారు. పర్యవేక్షకులు సుధాకర్ మాట్లాడుతూ సర్వే లో ఉపయోగించే ఫారాలపై అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధికి చికిత్స పూర్తిగా ఉచితం. కుష్టు వ్యాధి సర్వే లో ఆశాకార్యకర్త లు మరియు శిక్షణ పొందిన మగ వాలేంటీర్ ఒక టీమ్ గా వెళ్లి సర్వే చేస్తారని సర్వేకు ప్రజలు సహకరించాలని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సి.హెచ్.ఓ. ఇందిరా,హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, ఎమ్.ఎల్.హెచ్.పి.లు, ఏ.ఎన్.ఎమ్ లు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# కువైట్ ఎడారిలో దుర్భర జీవనం గడిపిన శివ కి విముక్తి

*శివ ఇండియా కి రావడానికి మంత్రి నారా లోకేష్ కీలక పాత్ర*



రాయల్ జర్నలిజం (వాల్మీకిపురం) జులై 16 : వాల్మీకిపురం చింతపర్తి గ్రామానికి చెందిన శివ కువైట్ ఎడారిలో దుర్భర జీవనం గడుపుతున్నాడని తెలుసుకుని అతని కుటుంబానికి చింతపర్తి టీడీపీ నాయకులు ఆర్థికసాయం అందించారు. శివ నెల రోజుల క్రితం ఉపాధి కోసం కువైట్ వెళ్లగా అతడిని ఎడారిలోని నిర్మానుష్యంగా ఉన్న స్థలంలో కోళ్లు, పావురాలు, కుక్కల పెంపకం విధులు కేటాయించడం, అక్కడ శివ పడుతు న్న బాధలను సెల్ఫీ వీడియో ద్వారా వైరల్ చేయడంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించిన విషయం తెలిసిందే. శివను ఇండియాకు తీసుకురావడానికి మంత్రి లోకేశ్ ఇప్పటికే విదేశాంగశాఖ అధికారులతో చర్చించి బుధవారం ఇండియా కి రప్పించే ప్రయత్నం చేసారు. ఈ క్రమంలో చింతపర్తి టీడీపీ నాయకులు పెట్రోల్ బంక్ జమీర్ సారథ్యంలో టీడీపీ బృందం తో శివ భర్య శంకరమ్మ, కుమార్తెలు వెన్నెల, వనితలను విచారించి అతను క్షేమంగా తిరిగి వస్తాడని భరోసా ఇచ్చారు. దీంతో పాటు శంకరమ్మ కుటుంబానికి 10,000 ఆర్థికసాయం అందజేశారు. కుటుంబ సభ్యులు టీడీపీ నాయకులకు, స్థానిక ఎం.ఎల్.ఏ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, మంత్రి నారా లోకేష్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకంగా కృత్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పెట్రోల్ బంక్ జమీర్, హరి, లంకిపల్లి మధు, మద్దెల గిరిధర్, దేవర వంశీ టెంపర్, ఆరమడక మధు, లక్ష్మీనారాయణ, యల్లా రెడ్డి, మల్లి, చంద్రబాబు, కాలనీ శీనా, చిరు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు గంభూషియా చేప పిల్లలను చెరువుల్లోకి వదిలిన ఆరోగ్య శాఖ సిబ్బంది

రాయల్ జర్నలిజం రాయచోటి (యండపల్లి)జూలై16: దోమల నివారణకు చెరువుల్లోకి గంబూసియా చేప పిల్లలను వదిలినట్లు రాయచోటి మలేరియా సబ్ యూనిట్ అధికారులు వై.ప్రసాద్ యాదవ్,యన్.జయరామయ్య, ప్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డిలు తెలిపారు. మంగళవారం రాయచోటి మండలం, యండపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మాధవరం గ్రామ పంచాయతీలోని దిగువ కంచరపల్లె వద్ద గల నాయునివారికుంటలోను,కాటినేనివారిపల్లె వద్ద ఉన్న ఊటచెలిమి బావిలోను, యండపల్లి గ్రామ పంచాయతీ,బోయపల్లెలోయున్న పారం పాండ్ లోను వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గంబూషియా చేపపిల్లలను వదిలారని వారు తెలిపారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నీటిలో దోమల లార్వా పెరగకుండా గంబూషియా చేపలు తిని దోమల నివారణకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా యన్.జయరామయ్య మాట్లాడుతూ జిల్లా మలేరియా అధికారి సూచనలతో గంభూసియా



చేప పిల్లలను చెరువుల్లోకి వదిలినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో డెంగీ, మలేరియా జ్వరాలు వచ్చిన విషయం గుర్తు పెట్టుకోవాలని, వ్యక్తి గత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా దోమలు వృద్ధి నివారించడానికి సిద్ధంగా ఉండాలని వివరించారు.

# వచ్చే ఉత్సవాలకు మట్టి విగ్రహాలు వినియోగించాలి

*జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి*



యల్ జర్నలిజం ( రాయచోటి ) జూలై 16 : అన్నమయ్య జిల్లాలో వినాయక చవితికి మరియు దసరాకు మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో విగ్రహాలను తయారు చేయకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన, ఆర్ డి ఓ లు, మునిసిపల్ కమిషనర్లు, డిపిఓలతో కూడిన పర్యావరణ పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట మున్సిపల్ కమిషనర్ రాంబాబు, వినాయక చవితి మరియు దుర్గ పూజ పండుగల సమయంలో విగ్రహాలను తయారు చేయడం మరియు నిమజ్జనం కోసం, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన మార్గదర్శకాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో నీటి వనరులు తక్కువగా ఉన్నాయని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. రాయచోటి, మదనపల్లి, రాజంపేట, బి.కొత్తకోట, మునిసిపాలిటీలలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో విగ్రహాలు తయారు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అధిక మొత్తంలో జరిమానాలు విధించాలని ఆర్డీవోలకు మరియు మునిసిపల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీలలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో విగ్రహాలు తయారు చేస్తున్న వారిపై సంబంధిత చట్టాలను ఉపయోగించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో విగ్రహాల తయారీ నియంత్రణకు ఎస్ఓపిని తయారు చేయాలని ఆర్డీవోలను మరియు మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. వినాయక చవితికి మరియు దసరాకు విగ్రహాలను మట్టితోనే తయారు చేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. మట్టితో చేసిన విగ్రహాలను మాత్రమే ప్రజలందరూ వినియోగించి పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు, రాయచోటి మున్సిపల్ కమిషనర్ వాసు, రాజంపేట మున్సిపల్ కమిషనర్ రాంబాబు, డిపిఓ ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# యువత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

*జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి*




రాయల్ జర్నలిజం ( రాయచోటి ) జులై 16 : లోకల్ డిమాండ్ ను పట్టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ చామకూరి సంబంధిత అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా స్కిల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం యువతకు మెండుగా ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ముందుకు వెళుతుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ మంచి నిర్ణయానికి జిల్లాలోని అధికారులందరూ సమన్వయంతో మండలాలలో పర్యటించి నిరుద్యోగ యువతను గుర్తించాలన్నారు. ప్రతి మండలంలో లోకల్ డిమాండ్ ను బట్టి యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువతకు ఉన్న స్కిల్స్ కాకుండా ఇంకా అదనంగా స్కిల్స్ నేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరిని ఉద్యోగులుగా చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి సెక్టార్ లో లోకల్ డిమాండ్లు బట్టి జాబ్స్ కల్పించాలని లోకల్ లో డిమాండ్ లేకపోతే ఇతర జిల్లాలు ఇతర రాష్ట్రాలకు మన పిల్లలు వెళ్లడానికి వీలైనంత జాబ్స్ ఏమున్నాయో చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరికృష్ణ, డి ఆర్ డి ఎ పిడి సత్యనారాయణ, అగ్రికల్చర్ జెడి చంద్ర నాయక్, పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పిలై, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులైన విద్యార్థుల నుండి ప్రీమెట్రిక్, పోస్టుమాట్రిక్ దరఖాస్తుల ఆహ్వానం



రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై 16 : విభిన్న ప్రతిభావంతులైన (దివ్యంగులు) విద్యార్థుల నుండి జాతీయ ప్రీమెట్రిక్ మరియు పోస్టుమాట్రిక్ దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నామని విభిన్న ప్రతిభా వంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అన్నమయ్య జిల్లా సహాయ సంచార కులు ఆర్.వి. కృష్ణ కిషోర్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2024 - 2025 విద్యా సంవత్సరమునకు గాను జిల్లాలో చదువుచున్న విభిన్న ప్రతిభావంతుల (దివ్యంగులు) నుండి ప్రీమెట్రిక్ అనగా 9 మరియు 10 వ తరగతి చదువుచున్న విభిన్న ప్రతిభావంతులు, పోస్టుమాట్రిక్ అనగా ఇంటర్ ఆ పై తరగతులు చదువుచున్న విద్యార్థుల నుండి జాతీయ ఉపకారవేతనాలదరఖాస్తులను కొరడమైనదనిఆయన తెలిపారు.సదరు దరఖాస్తుల ను అంతర్జాల చిరునామా http://scholarships.go.in నందు దరఖాస్తు చేసుకొవా లని తెలియజేశారు. ప్రీమెట్రిక్ విద్యార్థులకు చివరి తేదీ 31-08-2024 మరియు పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు చివరి తేదీ 31-10-2024. కావున పై సదావకాశాన్ని జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు గ్రహించి లబ్ది పొందగలరని సంచారకులు తెలిపారు.

# ఉచితఇసుక అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం(రాయచోటి), జులై 16:అన్నమయ్య జిల్లాలో ప్రజలందరికీ ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నూతన ఇసుక పాలసీ అమలు కోసం జిల్లాలో ఉన్న చెయ్యేరు, బహుద, మాండవ్య, తదితర నదులలో ఇసుక పాయింట్లను గుర్తించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక నిల్వాలపై కఠిన చర్యలు తీసుకొని ప్రజలందరికీ ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గనులు, రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ఉచిత ఇసుక పాలసీ వల్ల భవన నిర్మాణ కార్మికులకు, ప్రభుత్వం నిర్మించే భవనాలకు, ఇళ్లకు మరియు ప్రజలందరికీ ఉ




పయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాజంపేట ఆర్డిఓ మోహన్ రావు, జిల్లా మైన్స్ శాఖ అధికారి రవి ప్రసాద్, డిపిఓ ధనలక్ష్మి, నీటి వనరుల శాఖ ఈఈ భరత్, ఆర్టీవో భరత్ చవాన్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఇ ప్రసన్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీకి ఆత్మీయ వీడ్కోలు

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 16 : బాపట్ల జిల్లాకు మొట్టమొదటి ఎస్పీ గా బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాల 4 నెలల పాటు జిల్లా ప్రజలకు ఉత్తమ పోలీస్ సేవలు అందించి ప్రజలచే మన్ననలు పొంది సాధారణ బదిలిలో భాగంగా విజయనగరం జిల్లాకు ఎస్పీ గా వెళ్తున్న వకుల్ జిందాల్ కి పోలీసు అధికారులు మంగళవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వర్షాన్ని సైతం లెక్క చెయ్యకుండా ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పెరేడ్ నిర్వహించారు. ముందుగా ఎస్పీ పెరేడ్ కమాండర్ గా వ్యవహరించిన మౌలుద్దీన్ నుండి గౌరవవందనం స్వీకరించి, ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పెరేడ్ పరిశీలన చేసినారు. అనంతరం ప్లటూన్ ల వారీగా సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించినారు. తదుపరి పోలీస్ అదికారులు ఎస్పీ ని పూలమాలలు/గజామాలలతో, దుశ్యాలవాలతో ఘనంగా సత్కరించారు. సత్కార కార్యక్రమం ముగిసిన అనంతరం సిబ్బంది నుండి ఆత్మీయ వీడ్కోలు తీసుకున్నారు. అనంతరం పోలీస్ అదికారులు ఎస్పీ ని తమ భుజాలపై ఎత్తుకొని పోలీసు కవాతు వాహనంలో ఎక్కించి పెరేడ్ గ్రౌండ్ నుండి పోలీసులు వాహనాన్ని జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కలిసి పులతో అలంకరించిన తాళ్లతో లాగి క్యాంపు ఆఫీస్ వరకు తీసుకొని వెళ్ళి, ఎస్పీ ని మరల భుజాలపై ఎక్కించుకొని క్యాంప్ ఆఫీస్ లోపలకు తీసుకొని వెళ్లి దించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2 సంవత్సరాల 4 నెలల కాలంలో చేపట్టిన ప్రతి కార్యక్రమానికి పోలీస్ అధికారులు, సిబ్బంది అందించిన సహకారం



అభినందనీయమని, బదిలీలలో భాగంగా బాపట్ల జిల్లా నుండి విజయనగరం జిల్లాకు వెళుతున్నప్పటికి మీ సేవలను ఎన్నడు మరువలేనన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో, క్లిష్టమైన బందోబస్తు విధులు నిర్వహించడంలో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. జిల్లాలో పోలీస్ శాఖకు కావలసిన ఆర్మడు రిజర్వ్ కార్యాలయాన్ని, ఏమ్.టి కార్యాలయాన్ని, పరేడ్ గ్రౌండ్, సిసిఎస్ పోలీస్ స్టేషన్, డాగ్ కెన్నల్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందని, సిబ్బంది సంక్షేమం నిమిత్తం వాటర్ ప్లాంట్, అల్పాహార క్యాంటీన్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఎలక్షన్ విధులు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సముద్రతీరంలో పర్యాటకుల రక్షణ నిమిత్తం గజ ఈతగాళ్లను ఏర్పాటు చెయ్యడం, నాటుసారా, గంజాయి నియత్రించేందుకు చేపట్టిన వినూత్న కార్యక్రమాలు ప్రతి ఒక్కరి కృషి వల్ల సాధ్యం అయిందన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసినందువల్లే ఈ విజయవంతమైన ప్రయాణం సాధ్యమైందన్నారు. దీనికి హోంగార్డు స్థాయి నుంచి అడిషనల్ ఎస్పీ వరకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు అని తెలిపారు. జిల్లా వదిలి వెళ్లినప్పటికీ ఎప్పుడు ఏ సాయం కావాలన్నా తన పరిధిలో చేయడానికి సిద్ధంగా ఉన్నానని, పోలీస్ వ్యవస్థలో బదిలీలు సర్వసాధారణమని, అందరిని వదిలి వెళ్ళడం బాధగా ఉందని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పీ.విఠలేశ్వర్, ఏ.ఆర్ డిఎస్పీ ఎస్.చంద్రమోహన్, బాపట్ల డిఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ, చీరాల ఇంచార్జి డిఎస్పి పి.జగదీష్ నాయక్, ఇతర సీఐలు, ఆర్.ఐ లు, ఎస్సైలు, ఆర్.ఏస్.ఐ లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు అధిక రుణాలు ఇవ్వాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 16 : ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు అధిక రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన వార్షిక ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఆమోదించారు. వ్యవసాయంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిచ్చి రుణ సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రాధాన్యత, ప్రాధాన్యత లేని రంగాలకు కలిపి మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 13,443.60 కోట్లు రుణం ఇవ్వాలని రూపొందించిన ప్రణాళికను ఆమోదిస్తున్నట్లు కమిటీ చైర్మన్, కలెక్టర్ ప్రకటించారు. ప్రణాళికలో ప్రాధాన్యత రంగాలకు రూ. 11,719 కోట్ల రుణాలు ఇవ్వాలని ఆయన చెప్పారు. ప్రాధాన్యత లేని రంగాలకు రూ. 1,724 కోట్ల రుణాలు ఇవ్వాలని వివరించారు. ప్రాధాన్యత రంగంలోనే తొలి ప్రాధాన్యతగా వ్యవసాయానికి రూ. 10,053కోట్ల రుణాలు ఇవ్వాలన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రూ. 1,153.33కోట్లు కేటాయించాలన్నారు. విద్యా రుణాలు, గృహ నిర్మాణాలు, విద్యుద్దీకరణ, సామాజిక అవసరాలు, తదితరమైన ప్రాధాన్యత రంగాలకు రూ. 512 కోట్లు రుణాలు ఇవ్వాలన్నారు. వార్షిక ప్రణాళికను తక్షణమే అమలులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుంచి రూ. 20,272కోట్ల రుణాలు అందించినట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. అందులో వ్యవసాయరంగానికి రూ. 12,792 కోట్లు కాగా, పరిశ్రమలకు రూ. 1,611కోట్లు, ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ. 921 కోట్లు, ప్రాధాన్యత లేని రంగాలకు రూ. 4,947కోట్లు రుణాలు ఇచ్చినట్లు వివరించారు. బాపట్ల జిల్లాలో 28 బ్యాంకులు పనిచేస్తున్నాయన్నారు. ప్రధానంగా సిసిఆర్ సి కార్డులు జారీచేసి రుణ సదుపాయం కల్పించాలన్నారు. యాంత్రిక పరిశ్రమల స్థాపనకు ప్రోత్సహించాలన్నారు. ఆర్.బి.ఐ నిబంధనల ప్రకారం గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ. 10,743కోట్లు రుణం ఇవ్వాలని లక్ష్యం కాగా రూ. 12,792కోట్ల రుణాలు పంపిణీ జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. గతేడాది లక్ష్యాలకు మించి రుణాలు ఇవ్వడంపై అభినందించారు. లక్ష్యాలను చేరుకోవడంతో పాటు నిర్దేశించిన అన్ని రంగాలకు రుణాలు నూరు శాతం చేరాలని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకానికి అవసరమైన నగదు ముందుగా సిద్ధం చేసుకోవాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్నందున ఆ సామాజిక వర్గాలకు లక్ష్యం మేరకు రుణాలు చేరేలా చూడాలన్నారు. ఫిక్స్ డిపాజిట్ లు అధికంగా ఉన్నాయని, వాటిని గుర్తించి సదరు ఖాతాదారులకు వాటిని చెల్లించాలని సూచించారు. వ్యవసాయ రంగానికి బ్యాంకర్లు అధిక ప్రాధాన్యత నివ్వాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చెప్పారు. వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ బ్యాంక్ అధికారులంతా సహకరించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీల సామాజిక అభివృద్ధికి రుణ సదుపాయం కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, లీడ్ బ్యాంకు కన్వీనర్ మాధురి, ఎల్ డి ఎం శివకృష్ణ, నాబార్డు డిడిఎం రవికుమార్, ఆర్ బి ఐ నవీన్, వివిధ బ్యాంకుల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటిన్ పునఃప్రారంభానికి ఏర్పాట్లు


రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 16 : రానున్న ఆగస్టు 15 నాటికి అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేసేందుకు సిద్ధం చేస్తున్నామని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ అన్నారు. మంగళవారం పురపాలక సంఘ కమీషనర్ నిర్మల్ కుమార్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి స్థానిక ఏజీ కాలేజి రోడ్డు లో గల అన్న క్యాంటిన్ భవనాన్ని పరిశీలించారు. అన్నా క్యాంటిన్ పునఃప్రారంభం చేసేందుకు తీసుకోవలసిన చర్యల గురించి పురపాలక సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం నరెంద్రవర్మ మాట్లాడుతూ ప్రజా తీర్పుతో అత్యంత భారీ మెజారిటీ తో ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందన్నారు. నారా చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ ల నాయకత్వం లో రాష్ట్రం ప్రగతి వైపు అడుగులు వేస్తుందని తెలిపారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పేదలకు పట్టెడన్నం పెట్టాలనే దృక్పథంతో అన్నా క్యాంటిన్ లను ప్రారంభిస్తే వైసిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే తెలుగుదేశం పై ఉన్న కక్ష ను ప్రజల పై రుద్ది అన్న క్యాంటీన్లను మూసివేశారని తెలిపారు. తిరిగి అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తిరిగి అన్నా క్యాంటీన్ లను ప్రారంభించి ప్రతి పేదవాడికి ఆహారాన్ని అందించనున్నట్లు



తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ నిర్మల్ కుమార్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీను, పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో ప్రమాదాల పట్ల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 16 : పరిశ్రమలలో ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. ఫ్యాక్టరీలలో ప్రమాదాల నివారణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగింది. బాపట్ల జిల్లాలోని ప్రధాన ఫ్యాక్టరీలను అధికారులు తనిఖీలు చేసి నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇటీవల విజయవాడలోని అల్ట్రాటెక్ ఫ్యాక్టరీలో ప్రమాదం జరగడంతో ప్రమాదాలపై ప్రభుత్వం అప్రమత్తమైందన్నారు. ఫ్యాక్టరీల భద్రతపై తనిఖీ చేయాలని జీఓ నెంబర్ 79ని విడుదల చేసిందన్నారు. ఆ మేరకు జిల్లాలో కాటన్, ఆక్వా, మిర్చి ప్రాసెసింగ్ చేసే తదితరమైన ఫ్యాక్టరీలలో అమోనియం వినియోగించే ఫ్యాక్టరీలు19 ఉన్నట్లు గుర్తించామన్నారు. ప్రజలకు నష్టం జరగకుండా వాటిని తనిఖీలు చేసి భద్రతపై నివేదిక పంపాలన్నారు.



ఏ ఫ్యాక్టరీలోనూ ప్రాణహాని జరగరాదని హెచ్చరించారు. ప్రమాద సంఘటనలకు తావు ఇవ్వరాదన్నారు. చట్టం పరిధిలోనే ప్రతి ఒక్క అధికారి పనిచేయాల్సి ఉందన్నారు. 15 రోజుల్లో తనిఖీలు చేసి సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. నిబంధనల ప్రకారం ఫ్యాక్టరీల ఏర్పాటు, నిర్వహణ ఉందా లేదా అనే అంశాలను పరిశీలించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తక్షణమే చర్యలు ఉ ంటాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి నడుచుకోవాల్సి ఉందన్నారు. ప్రమాదాలకు కారకాలు, నిర్లిప్తత, రక్షణ చర్యలు లేకపోతే నివేదికలో స్పష్టంగా పొందుపరచాలన్నారు. ముందుగా ప్రమాదాలు పసిగట్టి నివారణకు తీసుకోవలసిన చర్యలపై యాజమాన్యానికి, సాంకేతిక నిపుణులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ జీవోను అనుసరించి జిల్లాలోని ఫ్యాక్టరీలన్నింటిని ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, పరిశ్రమల శాఖ జిఎం వై కృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జి రాఘవరెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ చీఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ పరమేశ్వరరావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ బ్రాయిలర్ తనిఖీ అధికారి శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఎలక్ట్రికల్ డి ఈ గీత, కార్మిక శాఖ సహాయ కమిషనర్ వెంకట శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యకరమైన సమాజం

కడియం,జులై 16 : కడియం పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణము సాధ్యపడుతుందని నినాదాలు చేస్తూ అధికారులు ప్రచారం నిర్వహించారు.. కడియం మండలం దుళ్ల, వీరవరం గ్రామాల్లో పంచాయతీ ల సిబ్బంది, రెవిన్యూ, సచివాలయాల సిబ్బంది, హెల్త్, ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది ప్లకార్డుల తో ర్యాలీ నిర్వహించారు. వ్యక్తి గత శుభ్రత తో పాటు ప్రతి ఒక్కరు తమ ఇళ్ల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పర్యావరణానికి ముప్పు తెచ్చే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు.ఆహార పదార్థాలు విక్రయించే దుకాణాలు కు వెళ్లి నిల్వ ఉంచిన ఆహారాన్ని విక్రయించకుండా , మంచి ఫుడ్ ను అందించాలని సూచించారు..అలాగే పరి శుభ్రమైన వాతావరణం లో దుకాణాలు నిర్వహించాలని ఆదేశించారు. కాచి చల్లార్చిన , శుభ్రమైన నీటిని తాగాలన్నారు. ఇళ్ల వద్ద, బహిరంగ ప్రదేశాల్లోనూ నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని సూచించారు.. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు వల్ల రోగాలు త్వరిత గతిన ప్రబలే అవకాశాలు ఉన్నాయని ప్రజలం తా వీటి పట్ల అవగాహన కలిగి అప్రమత్తంగా వుండాల న్నారు.అలాగే ఇంటింటి కి వెళ్లి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవా ల్సిన జాగ్రత్తలు సూచిస్తు, ఆరోగ్య జాగ్రత్తలు పై కర పత్రాలు పంపిణీ చేశారు. తామంతా అందుబాటులో ఉంటామని అధికారుల సేవలను వినియోగించుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్.వెంకటలక్ష్మి, ఎం.ఎల్.హెచ్.పి వినీత, వి.ఐశ్వర్య , ఏ.ఎన్ ఎం. ముత్యాలు, శివయ్య తదితరులు పాల్గొన్నారు..

# మాదకద్రవ్యాల పట్ల అవగాహణ సదస్సు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 16 : స్థానిక రాజీవ్ గాంధీ కాలనీలో డిబిఆర్సి బాపట్ల సిటీ కోఆర్డినేటర్ శ్రీలత ఆధ్వర్యంలో బాల్యవివాహాలు మాదకద్రవ్యాల అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. రాజీవ్ గాంధీ కాలనీలో సుమారు 50కుటుంబాలు ఎస్ టి వేస్ట్ పిక్చర్స్ గా జీవనం సాగిస్తున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేబోరా మాట్లాడుతూ వీరు చిన్నతనంలో వివాహం చేసుకోవడం వల్ల వారికి అవగాహన లేక ఇంటి వద్దనే ప్రసవం అవడం వలన పుట్టిన బిడ్డకు డేట్ అఫ్ బర్త్ ఆధార్ కార్డులు లేక వారికి అభివృద్ధి ఆటంకం కలుగుతుందని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలు తమ వద్దకు తీసుకువచ్చిన వాటిని సద్వినియోగం చేసుకోలేక పోవటానికి కారణం చదువు లేకపోవటమేనని తాము చదవకపోయినా తమ పిల్లలు చదువుకొని ఇప్పటి తమ జీవనశైలిని మార్చేది చదువేనని వివరించారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన ఆరోగ్యానికి హానికరమని తద్వారా నేరస్తులుగా మారి తమ జీవితాన్ని దుర్భర స్థితిలోకి వారే తీసుకువెళుతున్నారని, వారి జీవితాన్ని వారి కుటుంబ జీవితాన్ని కూడా మాదకద్రవ్యాలు దుబ్బరం చేస్తాయని వివరించారు.

# తొమ్మిదవ రోజు వైభవంగా మొహరం వేడుకలు లో పాల్గొన్న ఎమ్మెల్యే




రామసముద్రం.జులై 16 రాయల్ జర్నలిజం: మండలం లో తొమ్మిదవ రోజు మొహరం వేడుకలు వైభవంగా నిర్వహించారు.హస్సేన్,హుస్సేన్ బాబాయ్యలను చక్కగా అలంకరణ చేసి గంధపు పీర్ల కు ప్రత్యేక సదివింపులు చేసి హిందూ ముస్లిం సోదరులు అగ్ని గుండంకు ప్రత్యేక సదివింపులు చేసి అగ్నిగుండంను వెలిగించిన మతగురువు మాబూసాబ్ ఉదయం 4:30గంటలకు అగ్ని గుండ ప్రవేశం ఉంటుందని వారు తెలిపారు. తిరుమల రెడ్లపల్లి మొహరం వేడుకల్లో ఎమ్మెల్యే షాజహాన్ భాష మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మొహరం వేడుకలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. మొహరం వేడుకలు అంగరంగ వైభవంగా మత సామరస్యంగా కుల మతాల అతీతంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. హిందూ, ముస్లిం సోదరీ సోదరలు వాయిధ్యాలు నడుము పానకం కుండలు మోసి మొక్కులు తీర్చుకున్నారు.గ్రామంలో ఉన్న పెద్దలు యువకులు ఆటల పాటలతో హోరేత్తించారు. విచిత్ర వేశాదారణలతో పీర్ల చావిడి దగ్గర ఆడారు. ఈ వేడుకలు తిలకించడానికి మండలంలోని భక్తులు, ఇతర రాష్ట్రల నుండి వచ్చి భక్తులు పీర్లకు బాబాయ్యలకు చెక్కెర బెల్లం బొరుగులు సదివింపులు చేసి మొక్కులు చెల్లించుకుని వేడుకలు తిలకించారు.మొహరం తిలకించడానికి వచ్చిన భక్తులకు గ్రామ పెద్దలు గ్రామస్తులు చే అన్నదానం నిర్వహించారు.

# శివ కుటుంబానికి జనసైన్యం సాయం



రాయల్ జర్నలిజం,(వాల్మీకిపురం), జులై 16:కువైట్ ఎడారిలో దుర్భర జీవనం గడుపుతున్న వాల్మీకిపురం చింతపర్తి గ్రామానికి చెందిన శివ కుటుంబానికి జనసైనికులు ఆర్థికసాయం అందించారు. శివ నెల రోజుల క్రితం ఉపాధి కోసం కువైట్ వెళ్లగా అతడిని ఎడారిలోని నిర్మానుష్యంగా ఉన్న స్థలంలో కోళ్ళు, పావురాలు, కుక్కల పెంపకం విధులు కేటాయించడం, అక్కడ శివ పడుతు న్న బాధలను సెల్ఫీ వీడియో ద్వారా వైరల్ చేయడంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించిన విషయం తెలిసిందే. శివను ఇండియాకు తీసుకురావడానికి మంత్రి లోకేశ్ ఇప్పటికే విదేశాంగశాఖ అధికారులతో చర్చించి బుధవారం ఇండియా కి రప్పించే ప్రయత్నం చేసారు. ఈ క్రమంలో జనసేన పీలేరు ఇంచార్జ్ బెజవాడ దినేష్ వారి బృందం తో శివ భర్య శంకరమ్మ, కుమార్తెలు వెన్నెల, వనితలను విచారించి అతను క్షేమంగా తిరిగి వస్తాడని భరోసా ఇచ్చారు. దీంతో పాటు శంకరమ్మ కుటుంబానికి బియ్యం, కూరగాయలు, డబ్బు ఆర్థికసాయం అందజేశారు. ఈ సహాయం చిన్నదే కానీ జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లి శివ ఇండియా వచ్చాక అతనికి పర్మనెంట్ గా ఏదో ఒక పని తీసిస్తామని కుటుంబ సభ్యులకు బెజవాడ దినేష్ గారు ధైర్యం, భరోసా,హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసైనికులు బత్తల నవీన్, నాగార్జున, ప్రశాంత్, రెడ్డెప్ప, శ్రీనాథ్, మార్టిన్ సుధాకర్, ప్రకాష్, కిషోర్, నాగరాజా, జగదీష్, బాలాజీ, శివ, మహేష్, శరత్, శేఖర్, భాస్కర్, చిరు తదితరులు అందరూ పాల్గొన్నారు.

# విజయవాడకు గుడ్‌న్యూస్: కేంద్ర మంత్రి చొరవ




అమరావతి :రోజురోజుకు ప్రయాణికుల రద్దీ పెరుగుతుండటంతో భారతీయ రైల్వే అదనపు రైళ్లను ఏర్పాటు చేస్తోంది. రోజువారీ తిరిగే రైళ్లకు తోడు అదనంగా ఏర్పాటు చేసిన రైళ్లు కూడా తిరుగుతుండటంతో స్టేషన్ల వద్ద ట్రాఫిక్ ను నియంత్రించడం కష్టతరమవుతోంది.దీంతో రద్దీ ఎక్కువగా ఉండే మార్గాల్లో దక్షిణ మధ్య రైల్వే మూడో లైను నిర్మాణ పనులు చేపట్టింది. దీనిలో భాగంగా విజయవాడ-గూడూరు మధ్య మూడో లైను పనులు జరుగుతుండటంతో మొత్తం 25 రైళ్లను అధికారులు రద్దు చేశారు. వీటిల్లో విజయవాడ-గూడూరు-విజయవాడ(12734, 12733) మధ్య తిరుగుతున్న రెండు రైళ్లు కూడా ఉన్నాయి.ఈ రైళ్లద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు విజయవాడ నుంచి తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు మీదుగా రోజువారీ ప్రయాణం చేస్తున్నారు. ఈ రెండింటినీ రద్దుచేయడంద్వారా వీరు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని ప్రయాణికులు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లారు.వెంటనే ఆయన ఈ విషయంపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు లేఖ రాశారు. వెంటనే స్పందించిన జీఎం ఈ రెండు రైళ్లను పునరుద్ధరించారు. సోమవారం సాయంత్రం ఆదేశాలు జారీచేయగా మంగళవారం ఉదయం పట్టాలెక్కాయి. ఈ సందర్భంగా ప్రయాణికులు మంత్రి పెమ్మసానికి ధన్యవాదాలు తెలిపారు.గతేడాది ఒడిసాలోని బాలాసోర్ వద్ద కోరమాండల్ ఎక్స్ ప్రెస్ ఘోర ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో దాదాపు 300కు పైగా ప్రయాణికులు మృత్యువాత పడ్డారు. దీనికి సిగ్నలింగ్ వ్యవస్థలో లోపమే కారణమని గుర్తించిన భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా సిగ్నలింగ్ వ్యవస్థను ఆధునికీకరిస్తోంది. దీనిలో భాగంగా అన్ని రైల్వే జోన్లు, డివిజన్ల పరిధిలో పనులు జరుగుతున్నాయి. విజయవాడ డివిజన్ లో కూడా పనులు జరుగుతుండటంతో మొత్తం 25 రైళ్లను రద్దుచేశారు. ఆ రద్దయిన రైళ్లల్లో విజయవాడ-గూడూరు-విజయవాడ మధ్య తిరుగుతున్న రైలు కూడా ఉంది. మంత్రి చొరవతో దాన్ని అధికారులు వెంటనే పునరుద్ధరించారు.

# స్టార్ హీరోకు షాక్, 33 సీసీటీవీల్లో ఏముంది?, హత్య చేసిన తరువాత ఏం జరిగిందంటే?



న్యూఢిల్లీ : శ్యాండిల్ వుడ్ హీరో దర్శన్ తో పాటు అతని గ్యాంగ్ చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామిని హత్య చేశారని నమోదు అయిన కేసుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీలను బెంగళూరు పోలీసులు సేకరించారు.బెంగళూరులో హత్య జరిగిన ప్రాంతం పరిసర ప్రాంతాల్లోని 33కి పైగా సీసీటీవీ ఫుటేజీలను బెంగళూరు పోలీసులు సేకరించారని వెలుగు చూడటం హాట్ టాపిక్ అయ్యింది.రేణుకాస్వామి హత్య కేసులో అరెస్టు అయిన నిందితుల కదలికలు, వారు తిరిగిన ప్రాంతాలు, రేణుకాస్వామి మృతదేహం తరలించిన మార్గంలోని సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు సేకరించారు. పోలీసులు సీసీటీవీ ఫుటేజీని సేకరించి విచారణ చేపట్టారు. రేణుకాస్వామి హత్య కేసులో సీసీటీవీ ఫుటేజీలే కీలక సాక్ష్యం కానున్నాయని కేసు దర్యాప్తు చేస్తున్న ఓ పోలీసు అధికారులు తనను కలిసిన మీడియాకు చెప్పారు.ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకు 33కి పైగా సీసీటీవీ ఫుటేజీలు లభ్యమయ్యాయి. హత్యకు ముందు రేణుకాస్వామి పార్టీ చేసుకున్న స్టోనీ బ్రూక్ రెస్టారెంట్ నుంచి పట్టగెరె షెడ్, రెస్టారెంట్, షెడ్‌లో సీసీటీవీ ఫుటేజీని సేకరించారు. కన్నడ హీరో దర్శన్, హీరో గర్ల్ ఫ్రెండ్, కన్నడ నటి పవిత్ర గౌడ్ ఇంట్లోని సీసీటీవీ ఫుటేజీలు ఇప్పటికే సేకరించారు. ఇప్పటివరకు 33కి పైగా సీసీటీవీ ఫుటేజీలు సేకరించారు. ఇది ఎఫ్ఎస్ఎల్‌కు పంపించిన పోలీసు అధికారులు నివేదిక కోసం ఎదురు చూస్తున్నారని తెలిసింది.సీసీటీవీ ఫుటేజీని ఎఫ్ఎస్ఎల్, సీఐడీ టెక్నికల్ యూనిట్‌కు పంపించిన అధికారులు పలు కోణాల్లో సాంకేతిక తనిఖీలు చేస్తారు. చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామిని కిడ్నాప్ చేసి బెంగళూరులోని పట్టగెరె షెడ్ లో నిర్బంధించి అతని మీద దాడి చేసి హత్య చేశారని పోలీసులు అంటున్నారు. పట్టగెరె షెడ్డులోనే రేణుకాస్వామిని ప్రాణం తీశారని, తరువాత ఆ శవం మాయం చెయ్యడానికి అక్కడే ప్లాన్ చేశారని పోలీసులు అంటున్నారు.షెడ్ లో హత్య చేసిన తరువాత స్కార్పియో కారులో రేణుకాస్వామి శవాన్ని తరలించి తరువాత డ్రైనేజ్ లో విసిరేశారని పోలీసులు కేసు నమోదు చేశారు. రేణుకస్వామి శవాన్ని తరలించిన స్కార్పియో కారును ఇప్పటికే పోలీసులు సీజ్ చేశారు. రేణుకాస్వామి హత్య కేసులో ఏ1 నిందితురాలిగా నటి పవిత్రా గౌడ, ఏ2 నిందితుడిగా ఛాలెంజింగ్ స్టార్ దర్శన్ తో పాటు మొత్తం 17 మంది అరెస్టు అయ్యి జైలులో ఊచలు లెక్కపెడుతున్నారు.

# రాష్ట్రానికి అందుబాటులోకి వచ్చిన ఎక్స్‌ప్రెస్ వే



అమరావతి : చెన్నై-బెంగళూరు మధ్య కేంద్ర భూఉపరితల రవాణాశాఖ నిర్మించిన నాలుగు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ రహదారి సిద్ధమైంది. దీని నిర్మాణానికి రూ.17,930 కోట్ల వ్యయమైంది.2024 ఏడాది చివరలో దీన్ని ప్రారంభించబోతున్నారు. ఈ రెండు మెట్రోపాలిటన్ నగరాల మధ్య 262 కిలోమీటర్ల దూరం రహదారిని నిర్మించగా, బెంగళూరు నుంచి కర్ణాటక సరిహద్దు వరకు 110 కిలోమీటర్లు ఉంది. అక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్ మీదుగా తమిళనాడులోకి ప్రవేశిస్తుంది. ఈ రహదారిని ఉపయోగించి కేవలం ఐదు గంటల్లోనే చెన్నై నుంచి బెంగళూరు చేరుకోవచ్చు.

**ఇరువైపులా పారిశ్రామిక వాడలు**

ఈ ఎక్స్ ప్రెస్ వేకు ఇరువైపులా ఇండస్ట్రియల్ టౌన్ షిప్స్ రాబోతున్నాయి. ప్రస్తుతం బెంగళూరు రూరల్ జిల్లాలో టమక, ముళబాగిలు, కోలారు, నరసాపుర ఇండస్ట్రియల్ టౌన్ షిప్స్ ఉన్నాయి. ఇప్పుడు ఐదు గంటల్లో ఈ ప్రధాన నగరాల మధ్య ప్రయాణం తగ్గుతుండటంతో ఇండస్ట్రియల్ టౌన్ షిప్స్ బాగా వృద్ధి చెందుతాయని కేంద్రం అభిప్రాయపడుతోంది. అలాగే హొసకోట ఔట్ స్కర్ట్స్ నుంచి దేవనహళ్లి, హొసూరు, తుమకూరు తదితర పట్టణాలకు వెళ్లేందుకు వీలుగా రింగ్ రోడ్ ఫ్లైఓవర్లు నిర్మించారు. బెంగళూరు నుంచి చెన్నైకి బయలుదేరి ఏ వాహనం ఆగకుండా నేరుగా వెళ్లేలా ఈ రహదారిని అభివృద్ధి చేశారు.

**గంటకు 120 కిలోమీటర్ల వేగంతో**

అలాగే కోలారు, చిత్తూరు ప్రాంతాలతోపాటు ఇండస్ట్రియల్ టౌన్ షిప్స్ నుంచి నేరుగా కెంపేగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకు వెళ్లొచ్చు. దీనివల్ల ఇంధనం ఆదా అవడంతోపాటు సమయం కూడా ఆదా అవుతుందని అధికారులు తెలిపారు. భారతమాల ప్రాజెక్టు కింద కేంద్రం దీన్ని నిర్మించింది. ఈ రెండు నగరాల మధ్య 80 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించవచ్చు. ట్రక్ బేలు, వాహనాలు, జంతువుల కోసం అండర్ పాస్ లు ఉన్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా ఈ రహదారి పొడవునా బాగా వృద్ధి చెందుతుందనే అంచనాలున్నాయి.

# హైదరాబాద్‌లో కిరాణా షాప్‌లో గంజాయి చాక్లెట్లు..!



హైదరాబాద్ : తెలంగాణలో.. ప్రత్యేకించి హైదరాబాద్‌లో గంజాయి, డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విచ్చలవిడిగా సాగుతోందంటూ కొద్దిరోజులుగా ఆందోళనలు వ్యక్తమౌతోన్నాయి.పోలీసులు ఇప్పటికే పెద్ద ఎత్తున గంజాయిని స్వాధీనం చేసుకోవడం, డ్రగ్స్ రాకెట్ల గుట్టు రట్టు చేయడం వంటి సంఘటనలు దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.గంజాయి అమ్మకాలపై ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితికి చెందిన కుత్బుల్లాపూర్ శాసన సభ్యుడు కేపీ వివేకానంద్ సైతం ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని అరికట్టడానికి తక్షణ చర్యలను తీసుకోవాలంటూ కొద్దిరోజుల కిందటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.గతంలో ఎప్పుడూ లేనివిధంగా తెలంగాణ యువత గంజాయి మత్తులో మునిగితేలుతోందని, కుటుంబాలు, తల్లిదండ్రులను పట్టించుకోవట్లేదని వివేకానంద వాపోయారు. చివరికి పాన్ షాపులు, కిరాణా దుకాణాల్లోనూ విక్రయించేంతటి స్థాయికి గంజాయి వ్యాపారం విస్తరించిందంటూ వివరించారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు.ఈ పరిణామాల మధ్య- హైదరాబాద్ జగద్గిరిగుట్టలో పెద్ద ఎత్తున గంజాయి చాక్లెట్లు దొరకడం కలకలం రేపింది. ఓ కిరాణా షాప్‌లో ఈ గంజాయి చాక్లెట్లను పోలీసులు పట్టుకున్నారు. వాటిని సీజ్ చేశారు. సుమారు తొమ్మిదిన్నర కేజీల బరువు ఉండే చాక్లెట్ పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. కిరాణా షాప్‌ను నిర్వహిస్తోన్న ఓ మహిళను అరెస్ట్ చేశారు.కిరాణా షాపుల్లో కూడా గంజాయి దొరుకుతోందంటూ రేవంత్ రెడ్డికి లేఖ రాసిన కేపీ వివేకానంద ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోకి వస్తుంది ఈ జగద్గిరిగుట్ట. ఇంజినీరింగ్, ఫార్మా, మెడికల్, జూనియర్, డిగ్రీ కాలేజీలు ఈ ప్రాంతంలో అధికంగా ఉండటం.. ఆ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయిని విక్రయిస్తున్నారని పోలీసులు భావిస్తోన్నారు.డ్రగ్స్‌పైనా హైదరాబాద్ పోలీసులు ఉక్కుపాదం మోపిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ తమ్ముడు అమన్ ప్రీత్ సింగ్‌ను అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ కేసులో మరికొంతమందిని అరెస్ట్ చేశారు. దీని తీగలాగితే డొంక కదులుతుందనే అంచనాలు ఉన్నాయి.

# ఆ ఒక్క కారణంతోనే.. యువ దంపతులు ఎంతపని చేశారంటే?



హైదరాబాద్ : ఈ మధ్య పని ఒత్తిడి, ఆర్థిక పరిస్థితులు, ప్రేమ వ్యవహారాలు, వివాహేతర సంబంధాల కారణంగా కొంతమంది కుటుంబాల్లో గొడవలు పడటం జరుగుతుంది. ఆ సమయంలో మానసికంగా కృంగిపోయి తీవ్ర మనస్థాపానికి గురై దారుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు.క్షణికావేశంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. కొంతమంది విచక్షణ కోల్పోయి ఎదుటి వారిపై దాడులు చేయడమో లేదా బలవన్మరణానికి పాల్పడటమో జరుగుతుంది. ఏడాది క్రితం పెళ్లైన జంట ఎంతో హ్యాపీగా ఉన్న సమయంలో ఓ చిన్న కారణంతో దారుణానికి తెగబడ్డారు. ఈ సంఘటన నిజామాబాద్ లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.నిజామాబాద్ జిల్లా నవీన్ పేట్ మండలంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.నవీపేట్ మండలం మిట్టాపూర్ రైల్వే గేటు వద్ద యువ జంట ఆత్మహత్యకు పాల్పడ్డారు. పొతంగల్ మండలం హెగ్డోలికి చెందిన అనీల్ (28), పొతంగల్ కు చెందిన శైలజ (24) గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. అనీల్, శైలజ ఏడాది క్రితం పెళ్లి చేసుకున్నారు. సోమవారం ఇద్దరు కలిసి ఇంటర్వ్యూకి వెళ్తున్నాం అని కుటుంబ సభ్యులకు చెప్పి బయలుదేరారు. అనంతరం తాను ఓ తప్పు చేశానని.. అది భర్త క్షమించినా బంధువులు తమపై దుష్ప్రచారం చేస్తూ మానసికంగా తమను చిత్ర వద చేస్తున్నారని, అందుకే తాము ఆత్మహత్య చేసుకుంటున్నామని ఓ వీడియో రికార్డు కోటగిరి ఎస్సై సందీప్ కి పంపారు.అలర్ట్ ఆయిన నవీపేట ఎస్సై యాదగిరి వీడియోతో పాటు వారి సెల్ నెంబర్ పంపాడు. సిబ్బందితో కలిసి బాసర వంతెన వద్దకు వెళ్లి గాలించగా ఎవరూ కనిపించలేదు. బాధితుల ఫోన్ ట్రాక్ చేయగా ఫకిరాబాద్ - మిట్టాపూర్ మధ్య ఉన్నట్లు చూపించడంతో వెంటనే అక్కడికి వెళ్లి గాలించగా ఇద్దరి మృతదేహాలు రైలు పట్టాలపై కనిపించాయి. రైల్వే పోలీసులకు సమాచారం అందించినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు. పెళ్లై ఏడాది కూడా కాలేదు.. హ్యాపీగా ఉంటున్న అనీల్, శైలజ ఆత్మహత్య చేసుకున్నారన్న విషయం తెలిసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నారయ్యారు.

# టెర్రరిస్టులతో పోరాడుతూ.. జవాన్లు వీరమరణం!



న్యూఢిల్లీ : ప్రపంచ దేశాలు టెర్రరిజాన్ని రూపుమాపేందుకు చర్యలు చేపడుతున్నప్పటికీ దారుణాలకు అడ్డుకట్ట పడడం లేదు. నిత్యం ఎక్కడో ఒక చోట టెర్రరిస్టులు దాడులకు తెగబడుతూ రక్తపాతాన్ని సృష్టిస్తున్నారు.ఉగ్రదాడుల్లో జవాన్లు తమ ప్రాణాలను కోల్పోతున్నారు. సామాన్య ప్రజలు సైతం టెర్రరిస్టుల కాల్పుల్లో మృతిచెందుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం జమ్మూలో ఉగ్రవాదులు ఆర్మీ కాన్వాయ్ పై దాడులకు తెగబడిన విషయం తెలిసిందే. తాజాగా జమ్మూలో టెర్రిస్టులు మరోసారి ఎటాక్ చేశారు. ఉగ్రవాదులతో జరిగిన భీకర పోరులో జవాన్లు వీరమరణం పొందారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.జమ్ముకశ్మీర్‌లోని దోడాలో టెర్రరిస్టులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ అధికారి సహా నలుగురు జవాన్లు వీరమరణం పొందారు. దోడా జిల్లాలోని దెసా అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో భారత సైన్యం, స్థానిక పోలీసులు సోమవారం రాత్రి 7.45 గంటలకు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో టెర్రరిస్టులు, భద్రతాసిబ్బందికి మధ్య భీకర పోరు జరిగింది. టెర్రరిస్టులతో జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు ఆర్మీ సిబ్బందితోపాటు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించగా ఆర్మీ అధికారితోపాటు మరో ముగ్గురు జవాన్లు మరణించారని అధికారులు వెల్లడించారు.టెర్రరిస్టులను ఏరివేసేందుకు రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ ప్రారంభమైందని భారత ఆర్మీ సోషల్ మీడియాలో ప్రకటించింది. ఉగ్రవాదులకు, భద్రతా సిబ్బందికి మధ్య భారీ కాల్పులు జరిగాయని ప్రకటించింది. ఈ ఎన్ కౌంటర్ లో గాయపడిన ఆర్మీ సిబ్బందిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. టెర్రరిస్టులను అంతమొందించేందుకు ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు. ఈ దాడికి పాల్పడింది తామేనని పాకిస్థాన్ ఉగ్రసంస్థ జైషే మహమ్మద్‌కు చెందిన కశ్మీర్ టైగర్ ప్రకటించింది. ఉగ్రవాదుల వరుస దాడుల నేపథ్యంలో భద్రతా బలగాలు అలర్ట్ అయ్యాయి. టెర్రరిస్టులను ఏరివేసేందుకు అణువణువున జల్లెడపడుతున్నారు. ఇక అమరులైన జవాన్ల కుటుంబాల్లో తీవ్ర విషాదం అలుముకుంది. జవాన్ల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# తెలుగు రాష్ట్రాల్లో కుండపోత వానలు.. ఈ నెల 19న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..




అమరావతి : రాగల ఐదు రోజులపాటు ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆగ్నేయ, పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనంతోపాటు షియర్ జోన్ ఏర్పడిందని ఈ ప్రభావంతోనే వర్షాలు కురుస్తాయని తెలిపింది.తెలుగు రాష్ట్రాల్లో గత మూడు రోజులుగా మేఘాలు విరిగిపడ్డాయా.. వరుణుడు దండెత్తాడా.. కారుమబ్బులన్నీ ధారపోస్తున్నాయా.. అన్నట్టుగా ఉంది పరిస్థితి. మొన్నటి వరకు కనిపించకుండాపోయిన వరుణుడు.. గత మూడు రోజుల నుంచి మళ్లీ తన ప్రతాపాన్ని చూపుతున్నాడు.తెలంగాణలో మరో 5 రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంటుందంటున్నారు వాతావరణ శాఖ అధికారులు. అటు ఏపీలోని భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు అధికారులు. ఇక సోమవారం జంట నగరాలను భారీ వర్షం కుదిపేసింది. లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. ప్రధాన మార్గాలు సహా కొన్ని బస్తీలు, కాలనీలు చెరువులను తలపించాయి. భారీ వర్షానికి హైదరాబాద్‌లోని హుస్సేన్?సాగర్ నిండుకుండలా మారింది. దీంతో ముంపునకు గురయ్యే కవాడిగూడ, మిగిలిన ప్రాంతాల ప్రజలను జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తం చేశారు. అలాగే ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది అధికారులు. ఈ నెల 18, 19 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ సహా పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.ఏపీలోనూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. అల్పపీడన ప్రభావంతో రానున్న రోజుల్లో ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా అల్లూరి, మన్యం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపారు. అటు కోస్తాంధ్ర వ్యాప్తంగానూ విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ నెల 19న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయని%ా% మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు అధికారులు.ఇప్పటికే ఏపీలో కురుస్తున్న భారీ వర్షాలతో పలు జిల్లాలో కుంటలు, కాలువలు, నదులు ఉప్పొంగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం వినగడప కట్టలేరు దగ్గర వరద ఉధృతితో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అల్లూరి జిల్లా రంపచోడవరంలో మూడు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలతో భూపతిపాలెం, మునురుమిల్లి, మద్దిగడ్డ, సూరంపాలెం జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ గ్రామల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.మొత్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల అధికారులు అలర్ట్ అయ్యారు. లోతట్టు ప్రాంతాలు, ముంపు ప్రభావిత ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ%ా% గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# ఆ రోజునే సికింద్రాబాద్ నుంచి మరో వందేభారత్.. ఏ రూట్‌లోనో తెల్సా



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లకు మాంచి ప్రజాదరణ లభించింది. పగటిపూట ప్రయాణించే ఈ రైలు సికింద్రాబాద్-విశాఖపట్నం, సికింద్రాబాద్-తిరుపతి, చెన్నై-విజయవాడ, కాచిగూడ-యశ్వంత్‌పూర్ మధ్య నడుస్తోన్న సంగతి తెలిసిందే.ఇక ఆగష్టు 15న వందేభారత్ స్లీపర్ రైళ్లను ప్రవేశపెట్టనుంది కేంద్ర రైల్వేశాఖ. సికింద్రాబాద్ నుంచి మూడు వందే స్లీపర్ రైళ్లను నడిపేందుకు దక్షిణ మధ్య రైల్వే ప్రతిపాదనలు పంపించింది.అయితే సికింద్రాబాద్ నుంచి తొలి వందేభారత్ స్లీపర్ రైలు ఆగష్టు 15న ప్రారంభం కానుందని సమాచారం. సికింద్రాబాద్ నుంచి ముంబై మార్గం మధ్య ఈ రైలు పరుగులు పెట్టనుందట.గతంలో సికింద్రాబాద్, పూణె మధ్య మొదటి వందేభారత్ స్లీపర్ రైలు ప్రారంభమవుతుందంటూ వచ్చాయి. శతాబ్ది ఎక్స్‌ప్రెస్ స్థానంలో ఈ రైలు ప్రారంభించాలని రైల్వే శాఖ భావించింది.అయితే సికింద్రాబాద్-ముంబై మధ్య వందేభారత్ రైలు లేకపోవడంతో.. ఆ మార్గంలో వందేభారత్ స్లీపర్ రైలును అందుబాటులోకి తీసుకొచ్చి.. సికింద్రాబాద్-పూణే మధ్య పగటిపూట నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను పరుగులు పెట్టించనుందట.

# అమరావతికి బిగ్ న్యూస్ చెప్పిన ప్రధాని మోడీ..! ఐదేళ్ల తర్వాత మళ్లీ..



అమరావతి : ఏపీలో కూటమి సర్కార్ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్ర రాజధాని అమరావతికి కొత్త కళ వస్తోంది. ముఖ్యంగా గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో రాజధాని ప్రాంతంలో పాగా వేసేందుకు వచ్చిన సంస్థలన్నీ ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వ మూడు రాజధానుల ప్లాన్ తో వెనక్కి వెళ్లిపోయాయి.ఇప్పుడు తిరిగి మళ్లీ అమరావతి బాట పడుతున్నాయి. కేంద్రంలో ఎన్డీయే సర్కార్ కు టీడీపీ కీలకంగా మారిన నేపథ్యంలో చంద్రబాబు ప్రతిపాదనలకు ఆఘమేఘాల మీద ప్రధాని మోడీ ఆమోదం తెలుపుతున్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉండగా అమరావతి రాజధానిలో తమ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థ జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ముందుకొచ్చింది. దీంతో అమరావతిలో ఈ సంస్థ కోసం అప్పటి టీడీపీ సర్కార్ రెండెకరాలు స్థలం కూడా నామమాత్రపు ధరకు లీజుకు ఇచ్చింది. అయితే ప్రభుత్వం మారి వైసీపీ అధికారంలోకి రాగానే కేంద్రం ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకుని మౌనంగా ఉండిపోయింది. ఇప్పుడు కూటమి సర్కార్ రాకతో మళ్లీ ఈ సంస్థతో సీఆర్డీయే జరిపిన సంప్రదింపులు ఫలించాయి.కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉండే జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జడ్ఎస్ఐ) ప్రాంతీయ కార్యాలయాన్ని త్వరలో అమరావతి రాజధానిలోని రాయపూడి పంచాయతీలో ఏర్పాటు చేసేందుకు అధికారులు ముందుకొచ్చారు. ఈ మేరకు సీఆర్డీయేతో సంప్రదింపులు జరపడమే కాకుండా డబ్బులు కూడా చెల్లించి బిల్డింగ్ ప్లాన్ సమర్పించింది.త్వరలో సీఆర్డీయే దీనికి ఆమోదం తెలిపితే కార్యాలయం ఏర్పాటుకు వేగంగా అడుగులు పడనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్న నేపథ్యంలో వివిధ జంతుజాతుల మనుగడపై అధ్యయనాలు చేసే జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయం రాక శుభసూచికం కానుంది.

# శ్రీవారి లడ్డూ, అన్నప్రసాదాల క్వాలిటీపై టీటీడీ కీలక నిర్ణయాలు

అమరావతి : తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం నాడు 75,054 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 26,239 మంది తలనీలాలు సమర్పించారు.తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.72 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్‌లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.శ్రీవారి అన్న ప్రసాదాల తయారీలో మరింత నాణ్యతను తీసుకుని రావడానికి టీటీడీ ఇప్పటికే పలు చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రతి రోజూ టీటీడీ కార్యనిర్వహణాధికారి జే శ్యామలరావు అన్న ప్రసాదం, లడ్డూ తయారీని స్వయంగా పర్యవేక్షిస్తోన్నారు. నెయ్యి మొదలుకుని అన్నిరకాల ఆహార వస్తువులను వినియోగించేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నారు.ఈ విషయంలో మరో అడుగు ముందుకేశారు. లడ్డూ, అన్న ప్రసాద తయారీలో వినియోగించే ముడి సరుకుల నాణ్యతను తనిఖీ చేయడానికి తిరుమలలో ప్రత్యేకంగా ఓ ల్యాబొరేటరీని నిర్మించాలని నిర్ణయించారు. దీనికోసం ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా సహకారాన్ని తీసుకోనున్నారు.ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆధ్వర్యంలో తిరుమలలోనే ఓ



అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ ఫుడ్ లాబొరేటరీని ఏర్పాటు చేయడం వల్ల కాంట్రాక్టర్లు పంపించే ఆహార వస్తువుల నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడానికి వీలు పడుతుందని శ్యామలరావు భావిస్తోన్నారు. ఈ మేరకు ఎఫ్ఎస్ఎస్ఏఐ, టీటీడీ అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు.లడ్డూ, అన్న ప్రసాదాలను ఎప్పటికప్పుడు చెక్ చేయడం, వంటశాలను ఎప్పటికప్పుడు పరీక్షించడం వంటి చర్యల వల్ల తిరుమలకు వేలాదిమంది శ్రీవారి భక్తులకు మరింత నాణ్యమైన, రుచికరమైన ప్రసాదాలను అందజేసినట్టవుతుందని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని ఈ సందర్భంగా శ్యామలరావు సూచించారు.

# టీడీపీలో రఘురామ కామెంట్స్ రచ్చ! మళ్లీ రెబెల్ అవుతారా?



అమరావతి : ఏపీలో రఘురామకృష్ణంరాజు పేరు చెప్పగానే గుర్తుకొచ్చేవి వైసీపీ ప్రభుత్వంలో స్వపక్షంలో విపక్షంగా మారి ఆయన విసిరిన సైటర్లు, అధినేత జగన్ పై చేసిన పోరాటం, అందులో పోలీసు కస్టడీలో హింస, కోర్టు కేసులు ఇవే.ఇప్పుడు టీడీపీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కూడా ఆయన తన శైలిని మార్చుకోలేదా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇదంతా ఎందుకు చెప్పుకోవాల్సి వస్తోందంటే తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్లో ఆయన చేసిన వ్యాఖ్యల వల్లే.సహజంగా ఫిల్టర్ లేకుండా మాట్లాడతారనే పేరున్న రఘురామకృష్ణంరాజు తనకు కూటమి ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కకపోవడంపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. మంత్రి పదవి అన్ని కులాలకు ఇవ్వలేరు. చంద్రబాబు భయపడే కులాలు కొన్ని ఉంటాయి, నచ్చని కులాలు కూడా ఉండొచ్చు. భయపడే కులాలకు ఎక్కువ పదవులు ఇచ్చి నచ్చని కులాన్ని పక్కనబెట్టొచ్చని రఘురామ చెప్పుకొచ్చారు. బ్రాహ్మణ కులం నుంచి ఒక్క ఎమ్మెల్యే కూడా లేరని, క్షత్రియ కులంలో ఆరేడుగురు ఎమ్మెల్యేలు గెలిచినా ఇవ్వలేదని రఘురామ ఆరోపించారు.రఘురామ కామెంట్స్ పై ఇప్పుడు టీడీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. రఘురామ గతంలోనూ వైసీపీ ప్రభుత్వంలో రెబెల్ గా ఉన్నారని కొందరు అంటుంటే.. మరికొందరు అంత తొందరెందుకని ప్రశ్నిస్తున్నారు. ఆయన ఎక్కడ ఉన్నా వైఖరి మాత్రం మారదని ఇంకొందరు విమర్శిస్తున్నారు. ఆయన ప్రత్యర్థులు అయితే ఏకంగా సీఎం చంద్రబాబు తనకు నచ్చని కులాన్ని తొక్కేస్తారంటూ విమర్శలు ఎక్కుపెడుతున్నారు. తొలుత స్పీకర్ లేదా మంత్రి పదవి ఆశించిన ఆయన.. ఏదీ దక్కకపోవడంపై అసంతృప్తితోనే ఇలా వ్యాఖ్యలు చేసి ఉండొచ్చని ఆయన అభిమానులు చెప్తున్నారు. ఏదేమైనా రఘురామ వ్యాఖ్యల వేడి ఇప్పుడు టీడీపీ అధిష్టానాన్ని తాకుతోంది.

# నోరు జారిన బాలయ్య.. చంద్రబాబుకు కష్టాలు?

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు జిల్లాలను విభజించాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.నిపుణుల కమిటీ సిఫారసులు, సుదీర్ఘ కసరత్తు అనంతరం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా విభజిస్తూ ప్రభుత్వం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఏపీలో అనేక చోట్ల ఆందోళనలు మిన్ను ముట్టాయి.

**బాలయ్య వ్యాఖ్యల వివాదం :** ఆనాటి పరిస్థితులు తాజాగా హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలతో మళ్ళీ వచ్చే పరిస్థితి కనిపిస్తుంది. 2022 ఏప్రిల్ 4న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా కొత్త జిల్లాల నుంచి పరిపాలన ప్రారంభమైనా, జిల్లాల పునర్విభజనతో పాటు జిల్లాలకు పెట్టిన పేర్లు కూడా ఉద్రిక్తతలకు దారి తీశాయి.తాజాగా మళ్ళీ బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలతో జిల్లాల విభజన నాటి తేనే తుట్టెను కదిపినట్టు అయ్యింది.

**జిల్లాల విభజన నాటి వివాదానికి ఆజ్యం పోసిన బాలయ్య**

అప్పట్లో హిందూపురానికి బదులు పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా చేయడంపై జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ జగన్ సర్కార్ వాటిని పట్టించుకోకుండా తాను అనుకున్న విధంగానే ముందుకు వెళ్లగా , తర్వాత ఎన్నికలు , ఇతర కారణాలతో గొడవ సద్దుమణిగింది. ఇలాంటి పరిస్థితుల్లో తాజాగా హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలతో జిల్లాల విభజన గొడవకు మళ్ళీ ఆజ్యం పోసినట్టు అయ్యింది.

**జిల్లా కేంద్రాలను మార్చే దిశగా ఆలోచన చేస్తామన్న**



**బాలయ్య**

సత్యసాయి జిల్లా కేంద్రంగా పుట్టపర్తి కాకుండా హిందూపురాన్ని చేయాలనే డిమాండ్ ఉందని బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక్క హిందూపురంలో మాత్రమే కాకుండా రాష్ట్రంలోని చాలా చోట్ల ఇలాంటి డిమాండ్లు చాలానే ఉన్నాయని బాలయ్య తెలిపారు. జిల్లాల పేర్లు అలాగే ఉంచి, జిల్లా కేంద్రాలను మార్చే దిశగా ఆలోచన చేస్తామని బాలయ్య చెప్పటం మళ్ళీ చంద్రబాబుకు తలనొప్పి తెచ్చి పెట్టటమే అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. .

**వైసీపీకి చాన్స్ ఇచ్చిన బాలయ్య**

ప్రస్తుతం బాలయ్య చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బాలకృష్ణ మాటలతో పాత డిమాండ్లు తెరపైకి వచ్చి చంద్రబాబు ప్రభుత్వాన్నిఇబ్బందుల్లో పెట్టే అవకాశాలు లేకపోలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయి,

# గుంటూరులో ఘోరం, చేబ్రోలులో కూల్ డ్రింక్ ఇచ్చి మైనర్ బాలికపై అత్యాచారం, హత్య..

అమరావతి : గుంటూరు జిల్లాలో ఘోరం జరిగింది. ఎనిమిదో తరగతి చిన్నారికి కూల్ డ్రింక్ ఇచ్చి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆపై ఆ బాలికను హత్య చేశాడు.అభంశుభం తెలియన చిన్నారులపై మానవ మృగాల దాడులు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. విజయనగరం జిల్లాలో ఉయ్యాలలో ఉన్న ఆరు నెలల చిన్నారిపై అత్యాచారం జరిగిన ఘటన, అనంతపురంలో ఎనిమిదో తరగతి చదుతున్న బాలికపై అత్యాచారయత్నం ఘటన మరిచిపోకముందే, గుంటూరు జిల్లాలో చేబ్రోలులో దళిత బాలికపై అత్యాచారానికి పాల్పడి, ఆపై ఆ బాలికను హత్య చేయడం కలకలం రేపింది.రాష్ట్రంలో నూతనంగా వచ్చిన ప్రభుత్వంలో చిన్నారులు, మహిళలపై అత్యాచారాలకు, అఘాయిత్యాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టేది లేదని, షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన రోజే స్కూల్‌కు వెళ్లిన చిన్నారిపై అమానుషంగా దాడి జరిగింది. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలానికి చెందిన ఏబాలికపై నాగరాజు అనే వ్యక్తి అత్యాచారం చేసి, ఆపై బాలికను హత్య చేశాడు.గ్రామానికి చెందిన 13ఏళ్ల బాలిక సోదరుడితో కలిసి పాఠశాలకు వెళ్లేది. సోమవారం స్కూల్‌కి ఇద్దరు కలిసి వెళ్లారు. సాయంత్రం ఆమె సోదరుడు ఒక్కడే ఇంటికి వెళ్లాడు. తల్లి కుమార్తె గురించి అడగడంతో పాఠశాలకు వెళ్లి ఆరా తీశారు. బాలిక మధ్యాహ్నమే ఆరోగ్యం బాగోలేదని ఇంటికి వెళ్లిపోయినట్టు చెప్పడంతో గ్రామంలో వెదకడం ప్రారంభించారు.సోమవారం బాలికకు గ్రామంలో గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసే నాగరాజు అనే వ్యక్తి కూల్‌డ్రింక్ ఇవ్వడాన్ని గమనించిన స్థానికులు ఆ విషయాన్ని సోదరుడికి చెప్పారు.దీంతో నాగరాజు ఇంటికి వెళ్లి బాలిక సోదరుడు, తల్లిదండ్రులు, స్థానికులు చూశారు. అతను ఉంటున్న ఇంటికి తాళం వేసి ఉండటం, ఇంటి బయట చెల్లి చెప్పులు కనిపించడంతో చుట్టుపక్కల వెదికారు. ఇంటికి తాళం వేసి ఉండటంతో కిటికి ఓపెన్ చేసి చూశారు. గదిలో బాలిక చలనం లేకుండా పడిపోయి ఉండటంతో తలుపులకు



వేసిన తాళాలు పగలగొట్టి ఇంటి లోపలకి ప్రవేశించి చూడగా ఆమె అప్పటికే మృతి చెందింది.బాలిక మెడపై గాయాలు ఉండటంతో హత్యకు గురై ఉంటుందని అనుమానించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతమంతా విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. బాలిక తల్లిదండ్రులు పోలీసులు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ స్థానికులు, బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు.బాలిక మెడపైన, శరీరంపైన గోళ్లతో గాట్లు పెట్టినట్లు పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలంలో ఉన్న ఆధారాలతో పాటు అక్కడ పడిఉన్న కూల్‌డ్రింక్ బాటిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమానాస్పద మృతిగా చేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. బాలిక మృత దేహాన్ని గుంటూరు జీజీహెచ్‌కు పోస్టుమార్టం నిమిత్తం పంపారు. బాలిక మృతికి కారణమైన వాళ్లను కఠినంగా శిక్షించాలని బాలిక బంధువులు డిమాండ్ చేస్తున్నారు.ఈ ఘటనపై తెనాలి డీఎస్పీ రమేష్ మాట్లాడుతూ నాగరాజుకు వివాహమయిందని, కానీ మూడేళ్ల క్రితమే భార్యను వదిలేశాడని స్థానికులు చెప్పినట్లు తెలిపారు. బాలిక మృతదేహం దొరికిన ఇంట్లో నాగరాజు అద్దెకు ఉంటున్నాడని, నాగరాజు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని తెలిపారు. ఆయనను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని, పొన్నూరు రూరల్ సీఐ, రూరల్ ఎస్ఐలతో కూడిన బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు.

# ఏపీలో డ్వాక్రా మహిళల వడ్డీలేని రుణ పరిమితి పెంపు



అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల ఇచ్చిన హామీల అమలుపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే కొన్ని పథకాలను అమలు చేస్తుండగా.మరికొన్నింటిని అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటోంది. తాజాగా ఎస్సీ, ఎస్టీ డ్వాక్రా మహిళలకు సంబంధించి చంద్రబాబు ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. ఉన్నతి పథకం కింద డ్వాకా మహిళలకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.5 లక్షల వరకు ప్రభుత్వం పెంచింది. కాగా.. గతంలో ఈ రుణాల పరిమితి రూ.2 లక్షలుగా ఉండేది. మహిళల జీవనోపాధి కింద ఒక్కొక్కరికి కనిష్టంగా రూ.50వేల నుంచి గరిష్టంగా రూ.5 లక్షల వరకు వడ్డీలేని రుణాన్ని ప్రభుత్వం అందించనుంది.ఈ పథకాన్ని ప్రభుత్వం డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ, ఎస్టీ మహిళల అభ్యున్నతి కోసం తీసుకొచ్చారు. తీసుకున్న రుణాన్ని వాయిదా రూపంలో మహిళలు చెల్లిస్తారు. 2024-25 ఏడాదికి సంబంధించి రూ.250 కోట్లను రుణంగా ఇవ్వాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ రుణాలను తీసుకున్న మహిళలు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ అభివృద్ధి సాధించేలా చూడాలన్నది లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారు. మరోవైపు ఈ రుణ పరిమితిని రూ.5లక్షల వరకు పెంచడం ద్వారా మహిళలకు మరింత ఊరటనిచ్చినట్లు య్యింది. అయితే.. లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న జీవనోపాధికి అనుగుణంగా రుణాల మంజూరు ఉంటుంది. ఏ జీవనోపాధి ఏర్పాటు చేసుకోవాలని అనుకునేది డ్వాక్రా మహిళల ఇష్టం. ప్రస్తుతం ఉన్న రూ.250 కోట్ల నిధులకు అదనంగా చేరితే రూ.500 కోట్ల మేర రుణాలు.. ఒక్క ఏడాదిలోనే అందించే అవకాశం ఉంటుంది అంటున్నారు.

# మరో ఎదురుదెబ్బ

న్యూఢిల్లీ : ఏడు రాష్ట్రాల్లోని 13 శాసనసభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ఇండియా బ్లాక్ పదింటిలో జయభేరి మోగించి తన హవా చాటగా, రెండింటిలో మాత్రమే ఎన్‌డిఎ గెలిచింది.ఒక చోట స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. ఈ ఫలితాలు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతూ కూడా తనకు తిరుగులేదని బిల్డప్ ఇస్తున్న బిజెపికి చెంపపెట్టు. దేశంలో మారుతున్న రాజకీయ పరిస్థితులకు ఫలితాలు అద్దం పడుతున్నాయి. జూలై 10న పోలింగ్ జరగ్గా 13న ఓట్లు లెక్కించారు. సార్వత్రిక ఎన్నికల తర్వాత ఇండియా, ఎన్‌డిఎ ఎదుర్కొన్న తొలి పరీక్ష ఈ ఉప ఎన్నికలు. ఈ పూర్వరంగంలో ఉప ఎన్నికల ఫలితాలు యావత్ దేశాన్నీ ఆలోచింపజేస్తున్నాయి. లౌకిక, ప్రజాస్వామ్య వాదులకు సంతోషాన్నిస్తున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌ను ముఖ్యంగా గమనించాలి. ఉప ఎన్నికలు జరిగిన మూడు అసెంబ్లీ స్థానాల్లో రెంటిని కాంగ్రెస్ గెలుచుకోగా ఒక చోట బిజెపి నెగ్గింది. ముగ్గురు ఇండిపెండెంట్లు రాజీనామా చేసి బిజెపిలో చేరాక ఈ స్థానాలు ఖాళీ అయ్యాయి. వీరి ముగ్గురితో పాటు ఆరుగురు కాంగ్రెస్ ఎంఎల్‌ఎలు రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి ఓటు వేశారు. దాంతో ముఖ్యమంత్రి సుఖ్‌విందర్‌సింగ్ సుఖు ప్రభుత్వం గత ఫిబ్రవరిలో సంక్షోభం అంచుదాకా వెళ్లింది. కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి అభిషేక్ మను సింగ్వీ ఓడిపోవడంతో ఆ ఎంఎల్‌ఎలపై అనర్హత వేటు పడింది. లోక్‌సభ ఎన్నికలతో పాటు జరిగిన ఆరు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ నాలుగు గెలుచుకుంది. అంతకుముందు మరో రెండు స్థానాల్లో విజయంతో సుఖ్‌విందర్ సింగ్ ప్రభుత్వం బల నిరూపణలో నెగ్గింది. తాజాగా జరిగిన మూడు స్థానాల్లో రెంటిని కాంగ్రెస్ గెలుచుకుంది. అవకాశవాదంతో వ్యవహరించిన వారిని, ఫిరాయింపులను ప్రోత్సహించిన బిజెపిని ఎన్నికల్లో ప్రజలు శిక్షించారని అర్థమవుతుంది.ఉత్తరాఖండ్‌లోనూ అదే తీరు. బద్రీనాథ్ కాంగ్రెస్ ఎంఎల్‌ఎ రాజేంద్ర సింగ్ భండారీ బిజెపికి ఫిరాయించారు. ప్రస్తుత ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అక్కడ గెలిచి తిరిగి తన స్థానాన్ని నిలబెట్టుకుంది. పార్టీలు మారిన అందరికీ ఇలాంటి అనుభవం ఎదురైందని కాదు. ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. అక్కడ కాంగ్రెస్ నుంచి బిజెపి వైపు మారిన అభ్యర్థి గెలిచారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా కాంగ్రెస్ మధ్యప్రదేశ్‌లో ఓటమిని చవిచూస్తూనే ఉంది. స్థానిక నాయకత్వాన్ని



ప్రక్షాళన చేయాలన్న సంకేతాలను ఉప ఎన్నికలు కాంగ్రెస్ నాయకత్వానికి ఇస్తున్నాయి. తమిళనాడులోని విక్రంవాడి స్థానంలో డిఎంకె ఇంతకుముందు కంటే తన విజయాన్ని మరింత బలపర్చుకుంది. పశ్చిమబెంగాల్‌లో నాలుగు స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా నాలుగింటినీ తృణమూల్ కాంగ్రెస్ కైవసం చేసుకుంది. వాటిలో మూడింటిని బిజెపి నుంచి ఆ పార్టీ సాధించింది. బెంగాల్‌లో మూడు చోట్ల పోటీ చేసిన వామపక్షాలకు మంచి ఓట్లే వచ్చాయి. పంజాబ్‌లో జలంధర్ సీటును ఆప్ గెలుచుకుంది. కేజ్రీవాల్ అరెస్ట్‌తో సహా పంజాబ్ సర్కారును, ఆప్‌ను బిజెపి ఎంతగా ఇబ్బంది పెట్టినా జలంధర్‌లో కమలానికి పరాభవమే ఎదురైంది. బీహార్‌లోని రూపౌలి ఫలితం బిజెపిని అంటకాగిన అధికార జెడియుకు గట్టి షాక్. అక్కడ జెడియు అభ్యర్థిపై స్వతంత్ర అభ్యర్థి ఘన విజయం సాధించారు.కేంద్రంలో పదేళ్లలో బిజెపి అనుసరించిన మతోన్మాద, కార్పొరేట్ అనుకూల, రాజ్యాంగ వ్యతిరేక చర్యలను లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారు. కొన్ని ప్రాంతీయ పార్టీలను కలుపుకొని సంకీర్ణ సర్కారును నడుపుతోంది ఆ పార్టీ. అయినప్పటికీ గతంలో వలే తన విధానాలను అమలు చేస్తామని ఢంకా భజాయించి చెబుతోంది. బిజెపి అతిశయాన్ని ఉప ఎన్నికల్లో ప్రజలు నిరసించినట్లు కనిపిస్తోంది. క్షేత్ర స్థాయిలో బిజెపికి ప్రజల నుంచి ప్రతిఘటన వ్యక్తమవుతున్నట్లు ఉప ఎన్నికల ఫలితాలు సూచిస్తున్నాయి. సమీపంలోనే హర్యానా, మహారాష్ట్ర, బీహార్, తదితర రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు ఉన్నాయి. జమ్మూ కాశ్మీర్‌లోనూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తామంటోంది కేంద్ర ఎన్‌డిఎ సర్కారు.

# Captain Anshuman Singh's Widow 'Planning To Flee To Australia With Kirti Chakra, Money', Alleges Father



The father of Captain Anshuman Singh, who was awarded Kirti Chakra posthumously, has alleged that his daughter-in-law and widow of Anshuman, Smriti Singh is planning to flee from the country with the gallantry award and the ex gratia money.Speaking to ABP News, Captain Anshuman's father claimed that Smriti duped his son in the name of love. "She didn't love him," he said. On July 7, Smriti and her mother-in-law accepted the second-highest peacetime gallantry award, Kirti Chakra, from President Droupadi Murmu.Following the investiture ceremony, Smriti spoke about her personal life saying her meeting with Captain Anshuman at an engineering college was "love at first sight".Captain Ashuman's father also claimed that Smriti was planning to flee with the gallantry award and ex gratia money to Australia.The allegation comes just days after the martyred soldier's parents claimed that their daughter-in-law took away the gallantry award along with their son's clothes and photo album with her to her home in Punjab's Gurdaspur.Reports in the media had also suggested that Smriti had changed the permanent address listed in her husband's official documents from Lucknow to Gurdaspur ensuring any communication regarding Singh takes place with her.Captain Anshuman's father also called for a change in the 'next of kin' law of the Army. This law determines who would inherit assets and receive medical updates if something happens to a person in service. Similar to the concept of a nominee, the NOK rules determine, who gets the ex gratia as well.When a person joins the Army, their parent's or guardian's names are registered in the NOK. Once married, the spouse's name replaces the parent's name as their next kin.Recently, a derogatory comment by a social media user against Smriti Singh sparked outrage with the National Commission for Women (NCW) demanding strict action against the individual.

# Man suspicious of wife's actions tracks her with a drone, shocked to discover her affair with boss

Hubei: A man in China was in for a shock after he discovered that his wife was not just having an extramarital affair but that she was having the affair with her boss.Yes, that's right. However, what made headlines is the fact that the man, named Jing, found out about the affair with the help of a drone that he had deployed to track his wife.Chinese man catches cheating wife using a droneJing felt the need to deploy a drone after he noticed that his wife, Wu, had been behaving oddly in the recent past. Reports suggest that Wu, who used to be aware and present before some time, started going out alone more often and used to tell Jing that she was going to meet her parents. However, as it turned out, Jing was not convinced by the idea.The drone that Jing had deployed showed Wu going to a remote mountain area and walking hand in hand with another man. However, Jing was shocked to find out that Wu was having an affair with none other than her boss. The two went inside an old mud house and were seen coming out of it after 20 minutes, after which, they went to a factory.

People laud use of technology

Several people who came to know of the man's idea to catch his wife called



it a clever use of technology.People said that it was good use of technology and that in today's day and age of such technological advancement, it is difficult to hide things and keep secrets. Well, it is true, don't you think?

# This Will Be My Huge Insult, I Will Not Be Able to Tolerate It

Stuck at the eye of the storm in Maharashtra, IAS probationer Puja Khedkar is getting into more trouble with every passing day. For the uninitiated, she was transferred from Pune to Washim district following a letter to the General Administration Department by Pune Collector Dr Suhas Diwase.The letter highlighted that she made demands for a separate cabin and staff during her posting in Pune. She allegedly used a red beacon light on the Audi car and also got 'Maharashtra Government' written on it without permission.After the transfer, her OBC and disability certificates came under scrutiny, and even the Central government constituted a single-member committee "to verify the candidature" of Khedkar.Pune: Did IAS Puja Khedkar Give More Than the Permitted UPSC Attempts by Changing Name? Read HereLater, various issues arose, including an old video of her mother allegedly threatening farmers with a gun, which went viral. Additionally, the illegal construction on the footpath in front of her house in Pune came under fire, with the Pune civic body issuing no-



tice to her parents for the same. Now, the parents of the officer have been booked for allegedly threatening farmers.Pune: Who is IAS Dr Puja Khedkar? What Did She Exactly Do? Read the Story of Brazen Misuse of Power and 'Reservation' Which Tricked UPSCWhatsApp message sent to Pune DCWith new details emerging every day, a message sent by Khedkar to district collector Dr Suhas Diwase has also come to light, along with WhatsApp chats of the officer.The message was written by Khedkar after she was asked to vacate the antechamber of the additional collector at the office.While she narrated the whole scenario which led her to taking up the space in the chamber, she also appealed to the collector, saying, "If you now ask me to vacate the chamber, I will be insulted and I will not be able to tolerate the insult. That is why I request you to let me continue sitting in the same chamber." She also noted that IAS probationers like her got their own offices at their respective places and vehicles, and thus she also feels like having the separate space to sit and vehicle. She also mentioned that the chambers of resident district collectors were vacated for probationary officers.The message sent on WhatsApp has been attached in the letter written by Diwase to GAD.

**Read the full message here:** Meanwhile, the probationary IAS officer in the eye of a storm for alleged misuse of power and manipulating disability and OBC quotas on Monday sidestepped questions related to the ongoing probe against her, saying the truth will eventually prevail, while the Pune police searched for her parents in a separate criminal case.

# Income Tax e-filing portal glitches return; ITR filing problems mount

The deadline for filing Income Tax Return (ITR) is approaching and glitches in the online Income Tax e-filing portal are rising once again.The challenge has risen to such a level that the Income Tax Bar Association Calcutta has dispatched four letters to the Central Processing Unit of the Income Tax Department in Bengaluru for quick redressal as filing tax has become a real challenge."The challenges are rising like last year. Sometimes the portal won't just respond, sometimes OTPs would not be generated. Even the nature of the problems can't be predicted," said secretary of the Income Tax Bar Association Calcutta.

**Huge number of taxpayers**

As many as 8.18 crore ITRs were filed in AY 2023-24 and therefore, glitches put a huge number of taxpayers at terrible discomfort.

**Last date to file ITR 2 weeks away**

The last date of filing ITR is July 31. Taxpayers are penalised with late fees that can be as much as Rs 5,000 and carry additional interest if one misses the deadline.The problem seems to be a tragic action replay of the troubles in 2022, when a countrywide chorus put the finance ministry in deep embarrassment and they were forced to pull up Infosys - the company responsible for the maintenance of the site - publicly.

**"Poor services" flayed**

"We are compelled to give you a third reminder due to poor services of the portal and resulting hindrances in filing Income Tax Returns for AY 2024-25. It has become a serious concern now that the income tax portal glitches are still continuing without any satisfactory resolution. For the last few days, the portal service is mostly unavailable during the office hours. The situation is ignominious for professionals who have taken the responsibility of filing their clients' IT returns," wrote the Bar Association from Kolkata in a letter sent on July 13."Due to regular crash the data and information cannot be synchronised which is causing severe hindrance in the process," the letter added.

**Infosys in the dock**

The company which upgraded the




portal and maintains it, Infosys has been at the receiving end of a torrent of criticisms for the past couple of years but is still grappling with the problems.On June 7, 2022, tagging Infosys CEO Salil Parekh, Income Tax Department authorities had written on their official social media handle "Issue relating to the search functionality of the e-filing website has come to our notice. The Income Tax Department is seized of the matter. @Infosys has been directed to look into it & @Infosys has confirmed that that they are resolving the issue on priority. @SalilParekh."No such response has been evident so far this year even as the trouble continues said income tax practitioner Manojit Banerjee.

# BJP's Amit Malviya draws ire over remarks on assassination of Congress leaders



A BJP functionary courted controversy on Monday by saying that Congress leaders were assassinated "for the political decisions they took", triggering a backlash from the grand old party.During a television debate on the assassination attempt on former US president Donald Trump, Amit Malviya, the IT cell head of the Bharatiya Janata Party (BJP), claimed that the Congress leaders, and particularly Rahul Gandhi, have been encouraging violence against Prime Minister Narendra Modi. Malviya drew parallel between the language used by the Democrats in the United States against Donald Trump and by the Congress leaders in India against Prime Minister Modi."Before the Congress claims that their own leaders got assassinated, I want to remind them that they were assassinated for the political decisions that they took," he added."What an atrocious, obnoxious and disgraceful statement by this man. If the self-anointed non-biological PM has any shred of decency he should sack this guy right away," Congress general secretary Jairam Ramesh, in charge of communications, posted on X.Congress' media and publicity department head Pawan Khera blasted Amit Malviya and asked Prime Minister Modi whether he endorses this view."According to this BJP motormouth, Mahatma Gandhi, Indira ji, Rajiv ji, Sardar Beant Singh and the entire Congress leadership of Chattisgarh deserved to be assassinated for the political decisions they took," Khera said on X."The only political decision these martyrs took was to live and die for India. Buffoons of BJP will never understand that sentiment. Do we need more proof of the anti-national mindset of the BJP??" he added.The BJP on Sunday had targeted Rahul Gandhi, the Leader of Opposition in Lok Sabha, following the assassination attempt on former US president Donald Trump.Malviya posted some past comments of Rahul Gandhi saying the Congress leader has used similar rhetoric against Modi, such as calling him a "dictator", that Trump's critics like Democrat leader and US President Joe Biden have."Third Time Fail Rahul Gandhi has often encouraged and justified violence against Prime Minister Modi, who he has lost election to, several times now. How can India ever forget how Punjab Police, then under the Congress, deliberately compromised PM's security, when his convoy was left stranded on a flyover," Malviya had said.Hitting back at the BJP, Pawan Khera said, "Cheap politics should not be played on the issue of security of leaders. The Congress party lost Mahatma ji to Right Wing terrorists. We lost two prime ministers at the hands of terrorists. We lost our entire Chhattisgarh leadership to Left Wing terrorists, under the watch of the BJP government."

# Muharram procession in Srinagar becomes a show of solidarity with Palestinians

A thousand-strong Muharram procession in Srinagar's city centre turned into a show of solidarity with Palestinians on Monday, with protesters defying the administration by waving Palestinian flags and chanting anti-Israel slogans.Lieutenant governor Manoj Sinha's administration has strictly barred pro-Palestinian demonstrations in Kashmir since the outbreak of the Gaza war and even shut down Jamia Masjid on several occasions to prevent an outpouring of support for Palestine.The administration on Monday allowed the Shia community to take out a procession to mark the eighth day of mourning of the death of Prophet Mohammed's grandson on the traditional Guru Bazar-Dalgate route in Srinagar.The procession, banned for more than three decades, was allowed for the first time last year in an attempt to forge relations with the Valley's Shia minority.There were no restrictions on the procession this year too, but mourners were directed to keep it strictly apolitical.The procession started from Guru Bazar and passed through the designated route via Jehangir Chowk and Maulana Azad Road before culminating at Dalgate. The procession was bigger this time and continued for much of the day although the organisers were granted a limited time window to avoid inconveniencing the commuters.Many in the procession waved Palestinian flags and chanted slogans in support of Palestine as they walked slowly through the city centre.Traffic on city roads was diverted and barricades were erected at multiple places to facilitate the procession.Muharram processions were banned after the eruption of militancy in Kashmir as authorities were apprehensive that separatists might misuse the large gathering for ulterior motives. Spearheaded by a separatist Shia group, the procession always used to metamorphose into a pro-Azadi



demonstration. The group would routinely defy police to take out the procession in the face of tear gas shells and cane charges.Kashmiri Sunnis, who form around half of Jammu and Kashmir's population, were in the vanguard of the separatist movement and got support from other Muslim communities.Many believe the government has all along tried to woo other Muslim groups - Kashmiri Shias, Gujjars and Paharis - to break the "Muslim unity" but without much success.

# Jyotirmath Shankaracharya After Video Of Him Blessing PM During Ambani Wedding Goes Viral



Shankaracharya Swami Avimukte sh waranand on Monday reacted to an Ambani wedding video showing Prime Minister Narendra Modi seeking his blessings by touching his feet.Jyotirmath Head Seer said that Prime Minister Narendra Modi is not his enemy and he blesses anyone who comes to him. This comes after a video surfaced on social media in which Prime Minister Modi after blessing the newlyweds Anant Ambani and Radhika Merchant, could be seen approaching the Shankaracharya.While Shankarach arya Swami Avimukteshwaranand is known for his criticism of PM Modi, the cordial interaction at the Ambani wedding grabbed attention. As soon as PM Modi bowed down and touched his feet, the seer could be seen blessing him and gifting him a 'Rudraskhs' bead garland."Yes, he (PM Modi) came to me and did a 'Pranaam'. It is our rule that we will bless whoever comes to us. Narendra Modi ji is not our enemy. We are his well-wishers and always speak for his welfare. If he makes a mistake, then we also point that out to them," the Shankaracharya said while speaking to on Monday.Earlier in January, Shankaracharya Swami Avimukte shwaranand had rejected the invitation to the Ram Mandir Pran Pratishtha ceremony, citing the incompleteness of the temple."It is not right to instil life (pran-pratishtha) in the body without its head or eyes. This goes against our scriptures. Hence, I will not be going there because if I go there people will say scriptures have been violated in front of me. Hence, we have raised the issue with responsible people, especially with the members of the Ayodhya Trust -- that the celebration should be done once the temple is fully constructed. Discussion has been going on," the Shankaracharya had said.The seer had also criticised PM Modi on the issue: "Modiji will inaugurate the Temple, touch the idol....what will I do"?... clap? .....my post also has some dignity....why should I go to an event which is not accordance to the religious scriptures?

# Snakes were guarding 'Ratna Bhandar' of Puri's Jagannath temple? HC Judge reveals stunning truth

The Ratna Bhandar, also called the revered treasury, at Lord Jagannath temple in Puri, Odisha, was reopened on Sunday. The state government comprised a team of 11 members to conduct the inventory of valuables in the Bhitar Bhandar (Inner Treasury) and Bahar Treasury (Outer Treasury).The doors of it were opened after 46 years.Odisha High Court judge Biswanath Rath, after visiting the inner chamber treasury, said in an interview that the team could enter the premises after 'cutting the locks in the presence of the magistrate and others.'Judge Rath also commented on the reports regarding the presence of snakes inside the chamber, reported news agency IANS. He refuted the reports and myths around the Ratna Bhandar.'As seven to eight members of temple management are part of the team, they



are busy as the Bahuda Yatra preparations have started, so we couldn't get more time for further checking and shifting of the ornaments. So we decided to fix another date for the shifting of the ornaments and precious stones of the deities,' Judge Rath said.Arabninda Padhee, the chief administrator of Shree Jagannath Temple Administration (SJTA), asserted that the jewellery stored in the outer treasury had been moved to a ' temporary strong room inside the temple premises and was sealed in presence of a magistrate.'He added, "We entered the outer chamber of the Ratna Bhandar after opening the locks with the keys kept with Gajapati Maharaj, the king of Puri, SJTA and the Bhandar Mekap servitor.'On this auspicious occasion, the Chief Minister's Office also posted a statement on X (Formerly Twitter).He said, "On the wish of Lord Jagannath, the Odia community, with the identity of 'Odia Asmita', has started making efforts to move forward. On your wish, the four gates of the Jagannath temples were earlier opened. Today, on your wish, the Ratna Bhandar was opened after 46 years for a greater purpose.'

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా

Dolby ATMOS

రాయల్ స్పోర్ట్స్

# త్రివిక్రమ్.. ఈ విషయంలో నమ్మొచ్చు..




భారతీయ ఇతిహాసాలు, పురాణాల్ని ఒకప్పుడు సినిమాల రూపంలో తెరపై చూపించారు. అయితే అప్పటి దర్శకులు పుస్తకాలలో ఉండే ఒరిజినల్ కథలకి కొంత కల్పితం జోడించి ప్రేక్షకులని ఆకట్టుకునేందుకు ఇంటరెస్టింగ్ డైలాగ్స్ జోడించి ప్రెజెంట్ చేసేవారు. ఇతిహాసాలలో లేని కథలని కూడా తెరపై ఆవిష్కరించి నిజమని నమ్మించారు. అలా వచ్చి సూపర్ సక్సెస్ అందుకున్న చిత్రం మాయాబజార్. ఈ మూవీ టాలీవుడ్ లో ఎవర్ గ్రీన్ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అలాగే దానవీరసూరకర్ణ సినిమాలో కర్ణుడిని హీరోగా చూపించారు.ఆ సినిమా చూసిన తర్వాత కర్ణుడి క్యారెక్టర్ ని చాలా మంది ఇష్టపడటం మొదలుపెట్టారు. ఇప్పటికీ కూడా ఒకప్పుడు తీసిన పౌరాణిక సినిమాల ప్రభావం ప్రజల మీద ఉంది. వాటిలో ఉన్న కథలని వాస్తవం అని నమ్ముతూ ఉంటారు. అయితే గత కొన్నేళ్లుగా ఇతిహాసాల మీద ప్రజలకి అవగాహనా పెరుగుతుంది. ప్రవచనకర్తలు, పండితుల కారణంగా అసలు వ్యాస మహర్షి రాసిన ఇతిహాసాలలో ఉన్నదేంటి సినిమాల ద్వారా ప్రజలలోకి వెళ్ళింది ఏంటి అనే విషయాలపై స్పష్టత పెరిగింది.అలాగే ఈ ఇతిహాసాలు, పురాణాలు హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న గ్రంథాలుగా ఉన్నాయి. వీటిని దృశ్యరూపంలో ఆవిష్కరించినపుడు గ్రంథాలలో ఉన్నది ఉన్నట్లు చూపించాలనే డిమాండ్స్ పెరుగుతున్నాయి. దర్శకులు ఏ మాత్రం సినిమాటిక్ లిబర్టీ తీసుకొని ఫిక్షనల్ ఎలిమెంట్స్ జోడించిన యాక్సప్ట్ చేయడం లేదు. ఆదిపురుష్ మూవీపై ఎంత వివాదం అయ్యిందో అందరికి తెలిసిందే. అలాగే కల్కి సినిమాలో కర్ణుడిని హీరోగా చూపించడాన్ని చాలా మంది వ్యతిరేకించారు. ఇతిహాసాలని తెరపై ఆవిష్కరించడం కత్తిమీద సాములాంటిది.ఇప్పుడు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ నెక్స్ట్ అల్లు అర్జున్ తో చేయబోయే సినిమాని మైథాలజీ ఆధారంగానే తెరకెక్కిస్తున్నారంట. నిజానికి త్రివిక్రమ్ ప్రతి కథలో కూడా రామాయణం, మహాభారతం అంశాలని సందర్భోచితంగా డైలాగ్స్ రూపంలో వాడుతారు. ఈ సారి ఏకంగా మైథాలజీ కథాంశంతో మూవీ చేయాలని అనుకుంటున్నారు. కల్కి సినిమా విషయంలో ఇతిహాసాన్ని కరెక్ట్ గా రిప్రజెంట్ చేయడంలో నాగ్ అశ్విన్ కొంత తడబడ్డారనే టాక్ వచ్చింది. అయితే త్రివిక్రమ్ శ్రీనివాస్ వాటిని ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా ఒరిజినాలిటీ మిస్ కాకుండా చూపించగలరా అనే ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది.త్రివిక్రమ్ శ్రీనివాస్ కి ఇతిహాసాల మీద మంచి పట్టుంది. అలాగే అతని సినిమాలలో హీరోల క్యారెక్టర్స్ ని కూడా ఇతిహాసాల రిఫరెన్స్ తో డిజైన్ చేస్తారు. డైలాగ్స్ పై త్రివిక్రమ్ కి ఉన్న పట్టు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కచ్చితంగా అతను సరైన కథని పట్టుకొని తెరపై ఆవిష్కరిస్తే అద్భుతంగా నేరేట్ చేయగలడనే మాట వినిపిస్తోంది. అతని బలం కథనం, సంభాషణలు. ఆ రెండు బాగుంటే మూవీ ఆటోమేటిక్ గా పబ్లిక్ కి కనెక్ట్ అవుతుందని సినీ విశ్లేషకులు అంటున్నారు.

# మంగళవారం దర్శకుడు ఏం చేస్తున్నాడు?



ఆర్ఎక్స్ 100, మహా సముద్రం, మంగళవారం సినిమాలతో మంచి టాలెంటెడ్ డైరెక్టర్ గా ప్రూవ్ చేసుకున్న వ్యక్తి అజయ్ భూపతి. ఓ కల్ట్ లైన్ తీసుకొని దాంతో ఇంటరెస్టింగ్ లేయర్స్ లో అజయ్ భూపతి కథ చెప్పే ప్రయత్నం చేస్తాడు. ఆర్ ఎక్స్ 100 అలాగే రియలిస్టిక్ సంఘటనల స్పూర్తితో తెరకెక్కించి బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. అయితే మహా సముద్రం మూవీకి మాస్ యాంగిల్ లో కమర్షియల్ టచ్ ఇవ్వడంతో ప్రేక్షకులకి కనెక్ట్ కాలేదు. మూడో సినిమాగా థ్రిల్లర్ నేపథ్యంలో మంగళవారం అనే మూవీ చేసి సూపర్ హిట్ అందుకున్నాడు.ఈ సినిమాలో పాయల్ రాజ్ పుత్ లీడ్ రోల్ చేసింది. ఆమె క్యారెక్టర్ చుట్టూనే కథ తిరుగుతుంది. ప్రియదర్శి కీలక పాత్రలో నటించాడు. మంగళవారం తర్వాత అజయ్ భూపతి చేయబోయే సినిమా ఏంటనే క్యూరియాసిటీ అందరిలో ఉంది. మంగళవారం మూవీ సీక్వెల్ కి కొద్ది రోజుల క్రితం అజయ్ భూపతి ఎనౌన్స్ చేశాడు. ఈ సారి మరింత ఇంటరెస్టింగ్ స్టోరీలైన్ ని చెప్పబోతున్నట్లుగా టాక్ నడుస్తోంది. అయితే ఈ చిత్రంలో లీడ్ రోల్ లో ఎవరిని తీసుకుంటారో క్లారిటీ లేదు. మరో వైపు మైత్రీ మూవీ మేకర్స్ లో ఓ సినిమా చేయడానికి అగ్రిమెంట్ అయ్యిందంట.యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో ఈ మూవీ కథని అజయ్ భూపతి సిద్ధం చేస్తున్నాడంట. ప్రొడ్యూసర్ కి కథ నచ్చడంతో దానిని లాక్ చేసారంట. ఇక ఈ సినిమా కోసం హీరో వేటలో పడ్డట్లు తెలుస్తోంది, తెలుగు హీరోలని ముందుగా పరిశీలిస్తున్నారంట. ఒక వేళ సెట్ కాకుంటే బాలీవుడ్ హీరోతో మూవీ చేయనున్నట్లు ప్రచారం నడుస్తోంది. కథ మాత్రం చాలా ఇంటరెస్టింగ్ గా వచ్చిందంట. మంగళవారం సీక్వెల్ కంటే ముందుగా ఈ చిత్రం తెరకెక్కించాలనే ఆలోచనతో ఉన్నారంట.ఒక వేళ హీరోల డేట్స్ అడ్జస్ట్ కాకుంటే మంగళవారం సీక్వెల్ ను వీలైనంత తక్కువ టైంలో ఫినిష్ చేసే పనిలో అజయ్ భూపతి ఉన్నారంట. మరి ఈ రెండింటిలో ఏది ముందుగా సెట్స్ పైకి వెళ్తుందో తెలుసుకోవాలనే ఆసక్తి అందరిలో ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ ఇప్పుడు ఆల్ మోస్ట్ పాన్ ఇండియా లెవల్ లో భారీ బడ్జెట్ సినిమాలనే చేస్తోంది. అజయ్ భూపతి సినిమా కూడా క్యాస్టింగ్ బట్టి బడ్జెట్ పరిధి పెరిగే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది.

# ఐకాన్ స్టార్ నెక్స్ట్.. టార్గెట్ 2027!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప ది రూల్ కంప్లీట్ చేసిన తర్వాత చేయబోయే ప్రాజెక్ట్స్ ఏంటనే ప్రశ్న చాలా కాలంగా వినిపిస్తోంది. మొన్నటి వరకు అట్లీ దర్శకత్వంలో సినిమా ఉంటుందనే ప్రచారం నడిచింది. అయితే అతను 100 కోట్ల రెమ్యునరేషన్ అడిగాడంట. దీంతో అల్లు అరవింద్ అట్లీతో ప్రాజెక్ట్ క్యాన్సిల్ చేసినట్లు తెలుస్తోంది. నెక్స్ట్ పుష్ప సినిమాని బీట్ చేసే స్థాయిలో పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఉండాలని అల్లు కాంపౌండ్ లో కొత్త కథలు వింటున్నారంట.ఎక్స్ పెక్ట్ చేసిన రేంజ్ లో సరైన కథలు సెట్ కావడం లేదని తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా నెల్సన్ దిలీప్ కుమార్ తో ఒక ప్రాజెక్టు ఉంటుందని టాక్ వచ్చింది. కానీ అది 5 నెలల కిందటి మాట. ఇప్పుడు ఆ కాంబినేషన్ పై అల్లు అర్జున్ పెద్దగా ఫోకస్ చేయడం లేదట. బన్నీ ఇప్పటికే త్రివిక్రమ్ తో ఓ మూవీ చేయడానికి కమిట్ అయ్యాడు. ముందు ఓ కథ అనుకున్న కూడా అల్లు అర్జున్ పాన్ ఇండియా మార్కెట్ ని దృష్టిలో పెట్టుకొని మైథాలజీ బేస్ చేసుకొని త్రివిక్రమ్ ఓ ఇంటరెస్టింగ్ స్టోరీని రెడీ చేస్తున్నారంట. ఈ స్టోరీపైన మాటల మాంత్రికుడు పూర్తిస్థాయిలో దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది.నెక్స్ట్ అల్లు అర్జున్ కూడా ఇదే సినిమా చేసే అవకాశం ఉంటుందంట. ఇప్పటికే వరకు కెరియర్ లో మైథాలజీ బేస్డ్ క్యారెక్టర్ ని అల్లు అర్జున్ చేయలేదు. బద్రీనాథ్ సినిమా చేసిన అది ప్రెజెంట్ స్టోరీతో ఉంటుంది. ఫిక్షనల్ మైథాలజీ టచ్ తో నడిచే కథాంశంతో ఆ సినిమా తెరకెక్కింది. అయితే బద్రీనాథ్ మూవీ డిజాస్టర్ అయ్యింది. త్రివిక్రమ్ మాత్రం పూర్తిగా మైథాలజీ బేస్డ్ కథని పీరియాడిక్ జోనర్ లోనే చెప్పబోతున్నారంట.ఈ సినిమానే బన్నీ ఆల్ మోస్ట్ సెట్స్ పైకి తీసుకొని వెళ్లే ఛాన్స్ ఉందంట. నెల్సన్ చెప్పిన స్టోరీని ఒకే చెప్పారని గతంలో ప్రచారం నడిచింది. అయితే దీనిపై ఎలాంటి స్పష్టత లేదు. త్రివిక్రమ్ తో సినిమాని 2025లో స్టార్ట్ చేస్తే 2027 జనవరికి రిలీజ్ చేసే ఛాన్స్ ఉంటుందంట. కల్కి మూవీ తరహాలో ఈ సినిమా ఉండొచ్చనే ప్రచారం నడుస్తోంది. కల్కి సినిమా ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ తో తెరకెక్కింది.ఈ తరహాలో ఉండాలంటే అల్లు అర్జున్ మార్కెట్ రేంజ్ కి మించి ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. త్రివిక్రమ్ కమర్షియల్ డైరెక్టర్ అయిన కూడా పాన్ ఇండియా రేంజ్ లో ఇంకా అతని బ్రాండ్ ఎస్టాబ్లిష్ కాలేదు. గతంలో నాగ వంశీ మైథాలజీ కథని త్రివిక్రమ్ సిద్ధం చేస్తున్నారని చెప్పారు. అయితే అది ఎన్టీఆర్ తో ఉంటుందని అన్నారు. అదే కథని బన్నీకి సరిపోయే విధంగా త్రివిక్రమ్ ఏమైనా రెడీ చేస్తున్నారా అనేది తెలియాల్సి ఉంది.

# డబుల్ ఇస్మార్ట్.. పూరి బ్యూటీఫుల్ ప్లాన్




పూరి జగన్నాథ్ సినిమాలంటే ఐటెం సాంగ్స్ బాగా గుర్తుకొస్తాయి. అతని ప్రతి సినిమాలో కచ్చితంగా ఐటెం సాంగ్ ఉంటుంది. వాటి కోసం ప్రత్యేకంగా గ్లామర్ అండ్ హాట్ బ్యూటీస్ ని పూరి జగన్నాథ్ వెతికి మరీ తీసుకొస్తాడు. అలా పూరి జగన్నాథ్ సినిమాలలో ఐటెం సాంగ్స్ తో పాపులర్ అయిన బ్యూటీస్ అంటే ముమైత్ ఖాన్, శ్వేతా భరద్వాజ్, నోరా ఫతేహి లాంటి వారు కనిపిస్తారు.ప్రస్తుతం నోరా ఫతేహి బాలీవుడ్ లో వరుస అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. లైగర్ సినిమాకి పూరి జగన్నాథ్ స్టైల్ మార్చాడు. ఆ సినిమాలో అనన్యా పాండేని చాలా గ్లామర్ గా చూపించారు. ఆమె బేసిక్ గా హాట్ హాట్ అందాలతో సోషల్ మీడియాలో సందడి చేస్తూ ఉంటుంది. లైగర్ సినిమాలో సాంగ్స్ లో రెగ్యులర్ హీరోయిన్స్ తరహాలో కాకుండా మరింత హాట్ డోస్ పెంచి అనన్యా పాండేని పూరి రిప్రజెంట్ చేశాడు.ఇదిలా ఉంటే ఇప్పుడు డబుల్ ఇస్మార్ట్ సినిమాతో పూరి జగన్నాథ్ ప్రేక్షకుల ముందుకి వస్తున్నారు. ఈ మూవీ ఆగష్టు 15న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అవుతోంది. ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ గా తెరకెక్కిన ఈ మూవీలో కావ్య థాపర్ హీరోయిన్ గా నటించింది. అలాగే బని జె మరో హీరోయిన్ గా చేసింది. కావ్య థాపర్ మెయిన్ హీరోయిన్ కావడంతో రామ్ తో ఆమె డ్యూయెట్స్. మాస్ బీట్స్ కి స్టెప్పులేసింది.ముఖ్యంగా చోర్ చింత మార్ ముంత సాంగ్ ప్రోమోలో అందాల ప్రదర్శనతో అదరగొట్టింది. ఓ విధంగా ఈ సాంగ్ కి కావ్య థాపర్ ని ఐటెం గర్ల్ రేంజ్ లో పూరి జగన్నాథ్ ఉపయోగించుకున్నాడు. ఆమెతో ఐటెం బ్యూటీ రేంజ్ లోనే సాంగ్ లో డాన్స్ అండ్ గ్లామర్ షో చేయించారు. ఈ మాస్ సాంగ్ ప్రోమో సోషల్ కూడా వైరల్ అవుతోంది. కావ్య థాపర్ ఇప్పటి వరకు చేసిన సినిమాలన్నింటిలోకి భారీ బడ్జెట్ చిత్రం ఇదే కావడం విశేషం.కమర్షియల్ హీరోయిన్ గా డబుల్ ఇస్మార్ట్ మూవీ ఆమెని మరో మెట్టు ఎక్కిస్తుందని చాలా నమ్మకంగా ఉంది. ఈ చిత్రంలో సెకండ్ హీరోయిన్ గా నటించిన బని జె తిక్క మూవీలో కీలక పాత్రలో చేసింది. అలాగే హిందీ లో కొన్ని ప్రాజెక్ట్స్ లో కనిపించింది. ఫోర్ మరి షాట్స్ ప్లీజ్ వెబ్ సిరీస్ కి బని జె కి మంచి గుర్తింపు వచ్చింది. అజిత్ వాలిమై సినిమాలో కూడా కీలక పాత్రలో నటించింది. ఇప్పుడు ఏకంగా పూరి జగన్నాథ్ సినిమాలో లీడ్ రోల్ లో ఛాన్స్ అందుకుంది. సంజయ్ దత్ డబుల్ ఇస్మార్ట్ మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెడుతూ ఉండటం విశేషం.

# బైజూస్‌పై బీసీసీఐ పిటిషన్..

బెంగళూరు: ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు మరో షాక్ తగిలింది. స్పాన్సర్‌షిప్ బకాయిల వ్యవహారంలో బీసీసీఐ దాఖలు చేసిన దివాలా ప్రక్రియకు నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ బెంగళూరు బెంచ్ అనుమతించింది.భారత క్రికెట్ టీమ్‌కు స్పాన్సర్‌షిప్‌నకు సంబంధించి రూ.160 కోట్లు చెల్లించలేదన్నది బీసీసీఐ ఆరోపణ.బైజూస్ ఓ దశలో వెలుగు వెలిగినప్పుడు బీసీసీఐ స్పాన్సర్‌గా వ్యవహరించింది. 2023 నవంబర్ వరకు జెర్సీ స్పాన్సర్‌గా బైజూస్ వ్యవహరించాల్సిఉండగా.. అర్ధంతరంగా అది వైదొలిగింది. ఈనేపథ్యంలో కాంట్రాక్ట్ ముగిసినా రూ.160 కోట్లు బకాయిలు చెల్లించకపోవడంపై గతేడాది నవంబర్‌లో బైజూస్‌పై ఎన్‌సీఎల్‌టీ కేసు నమోదైంది. అప్పట్లో బీసీసీఐతో చర్చించి ఈ సమస్యను పరిష్కరించుకుంటామని కంపెనీ ప్రతినిధి పేర్కొన్నారు. ఒక్క బీసీసీఐ మాత్రమే కాదు.. ఫిఫా, ఐసీసీ వంటి బ్రాండ్లకూ బీసీసీఐ స్పాన్సర్‌గా వ్యవహరించింది. 2023 నుంచి వాటి రెన్యువల్‌ను నిలిపివేసింది.

# కెప్టెన్ అయ్యాక కోహ్లీ మారిపోయాడు.. రోహిత్ అలా కాదు.. భారత స్పిన్నర్ సంచలన వ్యాఖ్యలు



టీమ్‌ఇండియా వెటరన్ స్పిన్నర్ అమిత్ మిశ్రా.. విరాట్ కోహ్లీ గురించి సంచలన వ్యాఖ్యలు చేశాడు. కెప్టెన్ అయిన తర్వాత కోహ్లీ ప్రవర్తనలో మార్పు వచ్చిందన్నాడు.ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ, కోహ్లీ మధ్య ఎంతో తేడా ఉందని తెలిపాడు. అమిత్ మిశ్రా తాజాగా ఓ యూట్యూబర్‌కు ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈసందర్భంగా కోహ్లీ, రోహిత్‌తో తనకు ఎలాంటి అనుబంధం ఉందనే విషయాలను వెల్లడించాడు. ఈ క్రమంలో విరాట్, రోహిత్‌లో ఎవరు బెస్ట్, జట్టులో ఎవరికి స్నేహితులు ఎక్కువ అనే ప్రశ్నలు మిశ్రాకు ఎదురయ్యాయి.''నేను అబద్ధం చెప్పను. ఒక క్రికెటర్‌గా విరాట్ కోహ్లీని నేను ఎంతో గౌరవిస్తాను. కానీ, కెప్టెన్ అయిన తర్వాత కోహ్లీ మారిపోయాడు. అందుకే అతడికి జట్టులో తక్కువ స్నేహితులు ఉంటారు. నేను కోహ్లీతో గతంలో ఉన్నట్లు ప్రస్తుతం ఉండట్లేదు. దాదాపుగా మాట్లాడటం మానేశాను. మనకు పేరు ప్రఖ్యాతులు, డబ్బు వచ్చింది కాబట్టి ఎవరైనా ఏదో ప్రయోజనం ఆశించి వస్తారని కొంతమంది భావిస్తారు. కానీ, నేను అలాంటివాడిని కాదు. అయితే.. రోహిత్ శర్మ, కోహ్లీకి మధ్య చాలా తేడా ఉంది. ఇద్దరి స్వభావాలు వేరు. నేను చాలా ఏళ్లుగా భారత జట్టులో భాగంగా లేను. అయినప్పటికీ కెరీర్‌లో మొదట్లో రోహిత్ నాతో ఎలా ఉన్నాడో, ఇప్పుడు కూడా అలానే ఉంటాడు. ఏదైనా ఈవెంట్ లేదా ఐపీఎల్ సందర్భంగా కలిస్తే రోహిత్ చాలా సరదాగా మాట్లాడతాడు. భారత కెప్టెన్ అయినా నాతో స్నేహంగా మెలిగి జోక్‌లు వేసేవాడు. అతడు ప్రపంచంలోనే నంబర్ కెప్టెన్, ప్రపంచ కప్ విజేత. ఐదు ఐపీఎల్ టైటిల్స్ కూడా సాధించాడు" అని మిశ్రా పేర్కొన్నాడు.

# నేను, సచిన్ కాదు.. అతడే టాలెంటెడ్ ప్లేయర్: బ్రియాన్ లారా



క్రికెట్‌లో ఆల్ టైమ్ అత్యుత్తమ బ్యాటర్‌లలో సచిన్ తెందూల్కర్ , వెస్టిండీస్ దిగ్గజం బ్రియాన్ లారా ముందుంటారు.వీరిద్దరూ అద్భుతమైన ఆటతీరుతో ఎన్నో రికార్డులు నెలకొల్పగా.. కొన్ని ఇప్పటికీ చెక్కు చెదరలేదు. సచిన్ టెస్టుల్లో (15,921), వన్డేల్లో (18,426) పరుగులతో ఆల్ టైమ్ టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. లారా టెస్టుల్లో (400), ఫస్ట్ క్లాస్ క్రికెట్ (501)లో అత్యధిక స్కోరు చేసిన బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. అయితే.. సహజసిద్ధమైన ప్రతిభపరంగా చూస్తే సచిన్‌తోపాటు తాను కూడా టాలెంటెడ్ ప్లేయర్‌ని కాదని లారా అభిప్రాయపడ్డాడు. వెస్టిండీస్ మాజీ ఆల్‌రౌండర్ కార్ల్ హూపర్ (%ఝుతీశ్రీ ఎశీశీజూవతీ%) తాను చూసిన అత్యుత్తమ ఆటగాడు అని లారా పేర్కొన్నాడు.''నేను చూసిన అత్యుత్తమ ఆటగాళ్లలో కార్ల్ హూపర్ ఒకరు. సచిన్ తెందూల్కర్‌తోపాటు నేను కూడా క్లార్‌కు ఉన్న టాలెంట్‌కు దరిదాపుల్లో లేమని చెబుతాను. కెరీర్ ఆరంభం నుంచి కెప్టెన్ అయ్యేవరకు అతడి గణాంకాలు చాలా భిన్నంగా ఉన్నాయి. కెప్టెన్‌గా దాదాపు 50 సగటుతో ఉన్నాడు. కానీ, అతడు తన సామర్థ్యాలను ఆటగాడిగా కాకుండా కెప్టెన్‌గా మాత్రమే వినియోగించుకోవడం బాధాకరం" అని లారా పేర్కొన్నాడు. దిగ్గజ వెస్టిండీస్ బ్యాటర్ వీవీయన్ రిచర్డ్స్‌కు హూపర్‌పై ప్రత్యేక అభిమానం ఉందని లారా తెలిపాడు. "వివ్ రిచర్డ్స్ ఎప్పుడూ ఒక వ్యక్తి ఎదుగుదలను చూసి అసూయపడలేదు. అతడి గొప్పదనం ఎప్పటికీ తగ్గదు. ఇతరులు తనకంటే బాగా ఆడకూడదని ఎప్పుడూ కోరుకోలేదు. వివ్ రిచర్డ్స్ నాకంటే క్లార్ హూపర్‌ను ఎక్కువగా ఇష్టపడతాడు" అని బ్రియాన్ లారా వివరించాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com